


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 12 డిసెంబర్ 2025 | 16 పేజీలు




# పల్లె పోరులో హస్తం హవా

2లో

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన మొదటి విడత పంచాయితీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకే పల్లెలు పట్టం కట్టాయి. నాలుగింట మూడు వంతుల గ్రామ పంచాయితీల్లో అధికార పార్టీ అభ్యర్థులే గెలుపొందారు. జిల్లాలో గురువారం జరిగిన మొదటి విడత ఎన్నికల్లో 83.59 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగిం చుకునేందుకు ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభం అయిన ఓట్ల లెక్కింపు రాత్రి వరకు కొనసాగింది. మేజర్ గ్రామ పంచాయితీల్లో అధికారపార్టీ బలపర్చిన అభ్యర్థులే గెలుపొందారు. అక్కడక్కడ చెదురుముదురు ఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

మొదటి విడత పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులకు పట్టం కట్టిన పల్లెలు
నాలుగింట మూడు వంతుల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులే విజయం..
పరువు నిలబెట్టుకున్న బిఆర్ఎస్, అంతంత మాత్రంగానే బిజెపి పరిస్థితి..
మొదటి విడత పంచాయితీ ఎన్నికల్లో 83.59 శాతం పోలింగ్



2లో

## మొదటి విడత పోలింగ్ ప్రశాంతం

### జిల్లాలో 83. 95 శాతం పోలింగ్ నమోదు

### జిల్లా ఎన్నికల అధికారి స్నేహ శబరీష్ వెల్లడి

హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త : గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ జిల్లాలోని మూడు మండలాల్లో గురువారం ప్రశాంతంగా ముగిసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శబరీష్ తెలిపారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో గురు వారం ఉదయం ఏడు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ కావడంతో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### ఆకాశమే హద్దుగా సాగిన అభిమానం

# లక్ష్మణ రేఖ దాటని ఓటరు..


ములుగు జిల్లా కాంగ్రెస్ కంచుకోటలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు గ్రామపంచాయతీ ఎన్నికలలో అధికార పార్టీపై పైచేయి సాధించారు. ఏటూరు నాగారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తన భార్య కాకులమర్రి శ్రీలతను బరిలో నిలిపి భారీ మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీ బలపరిచి నసర్పంచ్ అభ్యర్థిగా విజయకేతనం ఎగరేశారు. ఏటూరునాగారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాకులమర్రి శ్రీలత గెలుపు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికల పోరుతో పల్లెలు వేడెక్కాయి. ఈ ఎన్నికల పర్వంలో మొదటి విడత ఎన్నికలకి గురువారంతో తెరపడింది.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో/ఏటూరునాగారం ప్రభాత వార్త

ఏటూరునాగారం సర్పంచ్ అభ్యర్థిగా కాకులమర్రి శ్రీలత గెలుపు... సర్పంచ్ ఎన్నికలలో అధికార పార్టీ అభ్యర్థికి ఆదరణ కరువు




ఏటూరునాగారం సర్పంచ్ మనోళ్లే..




2లో

కాంగ్రెస్ కంచుకోటలో బిఆర్ఎస్ పాగా




# గుర్తులు గుర్తుండేలా ప్రచారం

ముగింపు దశలో రెండవ విడత ప్రచారం.. ఉదయాన్నే ఓటర్ల గృహాల ముందు ప్రత్యక్షమవుతున్న అభ్యర్థులు

వ్యవసాయ పనులతో అందుబాటులో ఉండని ఓటర్లు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో : రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రచారం ముగింపు దశలో ఉంది. కేటాయించిన గుర్తులు ఓటర్లకు గుర్తుండేలా అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు. రెండవ విడత ఎన్నికల ప్రచారం ఆదివారం అభ్యర్థులు గ్రామాల్లో ప్రారంభించారు. రెండవ విడత పోలింగ్ ఈనెల 14న జరగనున్నందున ప్రచారంలో అభ్యర్థులు మునిగితేలుతున్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఉంగరం, బ్యాట్, గ్యాస్ పొయ్యి, గౌను, కత్తెర, జగ్గు, బంతి తదితర గుర్తులను కేటాయించడంతో ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.

2లో

# గుర్తులు గుర్తుండేలా ప్రచారం

## ముగింపు దశలో రెండవ విడత ప్రచారం

## ఉదయాన్నే ఓటర్ల గృహాల ముందు ప్రత్యక్షమవుతున్న అభ్యర్థులు

## వ్యవసాయ పనులతో అందుబాటులో ఉండని ఓటర్లు

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో**

రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రచారం ముగింపు దశలో ఉంది. కేటాయించిన గుర్తులు ఓటర్లకు గుర్తుండేలా అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు. రెండవ విడత ఎన్నికల ప్రచారం ఆదివారం అభ్యర్థులు గ్రామాల్లో ప్రారంభించారు. రెండవ విడత పోలింగ్ ఈనెల 14న జరగనున్నందున ప్రచారంలో అభ్యర్థులు మునిగితేలుతున్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఉంగరం, బ్యాట్, గ్యాస్ పొయ్యి, గౌను, కత్తెర, జగ్గు, బంతి తదితర గుర్తులను కేటాయించడంతో ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణలు కొనసాగుతున్నాయి. రెండవ విడత, మూడో విడత ఎన్నికలకు సంబంధించి పిఒ, ఏపీవో, ఓ పి ఒలకు శిక్షణ ఇస్తున్నారు. మండల కేంద్రాలలో, డివిజన్ స్థాయిలో, జిల్లా కేంద్రాల్లో శిక్షణ ఇచ్చి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించాలని ఆదేశించారు.

మండల కేంద్రాలలో పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేసే విధంగా ఏర్పాటు చేశారు. 15 అంశాలకు సంబంధించి జిల్లా స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించారు. నోడల్ అధికారులు తమ పనుల్లో నిమగ్నమయ్యారు. స్పెషల్ టీంలు ఏర్పాటు చేయగా విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. అభ్యర్థుల ఖర్చులపై నిరంతరము నిఘా ఉంచారు. ఇందుకు ప్రత్యేక వ్యయ పరిశీలకులతో కమిటీలను ఏర్పాటు చేశారు.

ముఖ్యంగా అభ్యర్థుల ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు వివరాలను సేకరిస్తున్నారు. మూడవ విడత ఎన్నికల ప్రచారం ప్రారంభం కావడం గ్రామాల్లో ప్రచారం రసవత్తరంగా ఓటర్లను ఆకర్షించేలా చేస్తున్న ప్రచారం ఎవరికి అనుకూలంగా ఉంటుందో పోలింగ్ జరిగి ఫలితాలు ప్రకటిస్తే తెలుస్తుంది. ప్రచారానికి సమయం కూడా ప్రతి విడతలో తక్కువగానే ఉంది. పలుచోట్ల రెబల్ అభ్యర్థులతో కొందరు అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారు. సునాయాసంగా గెలిచే పరిస్థితులు ఉన్నప్పటికీ రెబల్ అభ్యర్థులతో కష్టతరంగా మారింది. రెబల్ అభ్యర్థులతో కొన్నిచోట్ల పార్టీ నిర్ణయించిన అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం లేకపోలేదు.

# లక్ష్మణ రేఖ దాటని ఓటరు...

## కాంగ్రెస్ కంచుకోటలో బిఆర్ఎస్ పాగా

## ఆకాశమే హద్దుగా సాగిన అభిమానం

## ఏటూరునాగారం సర్పంచ్ అభ్యర్థిగా కాకులమర్రి శ్రీలత గెలుపు.

## సర్పంచ్ ఎన్నికలలో అధికార పార్టీ అభ్యర్థికి ఆదరణ కరువు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో/ఏటూరునాగారం ప్రభాత వార్త.** ములుగు జిల్లా కాంగ్రెస్ కంచుకోటలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు గ్రామపంచాయతీ ఎన్నికలలో అధికార పార్టీపై పైచేయి సాధించారు. ఏటూరునాగారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తన భార్య కాకులమర్రి శ్రీలతను బరిలో నిలిపి భారీ మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా విజయకేతనం ఎగరేశారు. ఏటూరునాగారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాకులమర్రి శ్రీలత గెలుపు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికల పోరుతో పల్లెలు వేడెక్కాయి. ఈ ఎన్నికల పర్వంలో మొదటి విడత ఎన్నికలకి గురువారంతో తెరపడింది. ఈ క్రమంలో ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య గురువారం జరిగాయి. ఏటూరునాగారం గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 11397 ఓటర్లు ఉన్నారు. వీరిలో మహిళా ఓటర్ల సంఖ్య 6004, పురుష ఓటర్ల సంఖ్య 5933 ఉంది. మొత్తం 16 వార్డులుగా ఉన్న ఈ మేజర్ గ్రామపంచాయతీలో గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో 73 శాతం పోలింగ్ జరిగింది. 4295 మంది మహిళ ఓటర్లు, 4037 పురుష ఓటర్లు ఈ ఓటింగ్లో పాల్గొన్నారు. మొత్తం 16 వార్డులు ఉన్న ఈ మేజర్ గ్రామపంచాయతీలో 12 వార్డులు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలతకి పట్టంకట్టగా అధికార కాంగ్రెస్ పార్టీ 4 వార్డులతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఓటరు నాడి పట్టని హస్తం. స్థానిక ప్రజలలో కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు పై అభిమానం ముందు అధికార పార్టీ అభ్యర్థి చేతులెత్తేసింది. ములుగు జిల్లాలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో ఏటూరునాగారం గ్రామపంచాయతీ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. దీనికి కారణం ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు తన భార్య శ్రీలతను ఏటూరునాగారం సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టడమే ఇందుకు కారణం. అధికార పార్టీ నుండి మంత్రి సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరపున విస్తృత ప్రచారం చేపట్టిన ఓటర్ మనసు గెలుచుకోలేకపోయారు. జిల్లాలోని ముఖ్య నేతలు సైతం వారం రోజులుగా ఏటూరునాగారం గ్రామపంచాయతీ పరిధిలో విస్తృతంగా ప్రచారం చేపట్టి అధికార పార్టీ అమలు చేస్తున్న ప్రజాకర్షణ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అయినా స్థానికంగా ఉన్న ఓటరు కాకులమర్రికే పట్టం కట్టారు. అధికార పార్టీ నేతలు సైతం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ప్రచార కార్యక్రమాలలో పాల్గొంటూ కాకులమర్రికే పరోక్షంగా పెద్ద ఎత్తున సహకరించారని ఈ ఘటన ద్వారా తెలుస్తోంది. ఈ క్రమంలో కాకులమర్రి లక్ష్మీనరసింహారావు గీసిన లక్ష్మణరేఖను దాటి ఓటర్లను అధికార పార్టీ నేతల సైతం ఆకర్షించలేకపోయారన్నది నిజం.



# తొలి అడుగు కాంగ్రెస్‌దే

## మొదటి విడత పంచాయితీ ఎన్నికల్లో

## కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులకు పట్టం కట్టిన పల్లెలు

## నాలుగింట మూడు వంతుల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులే విజయం..

## పరువు నిలబెట్టుకున్న బిఆర్ఎస్, అంతంత మాత్రంగానే బిజెపి పరిస్థితి..

## మొదటి విడత పంచాయితీ ఎన్నికల్లో 83.59 శాతం పోలింగ్

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, డిసెంబరు 12:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన మొదటి విడత పంచాయితీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకే పల్లెలు పట్టం కట్టాయి. నాలుగింట మూడు వంతుల గ్రామ పంచాయితీల్లో అధికార పార్టీ అభ్యర్థులే గెలుపొందారు. జిల్లాలో గురువారం జరిగిన మొదటి విడత ఎన్నికల్లో 83.59 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభం అయిన ఓట్ల లెక్కింపు రాత్రి వరకు కొనసాగింది. మేజర్ గ్రామ పంచాయితీల్లో అధికారపార్టీ బలపర్చిన అభ్యర్థులే గెలుపొందారు. అక్కడక్కడ చెదురుముదురు ఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

### మొదటి విడతలో 83.59 పోలింగ్

జిల్లాలోని గణపురం, రేగొండ, గోరికొత్తపల్లి, మొగుళ్లపల్లి మండలాల్లో మొత్తం 82 గ్రామాలుండగా వీటిలో 5 గ్రామాలు, 4 సర్పంచి స్థానాలు ఏకగ్రీవం కావడంతో 77 గ్రామాలకు ఎన్నికలు జరిగాయి. మొదటి విడతలో 83.59శాతం పోలింగ్ నమోదు అయ్యింది. గణపురం 79.99, గోరికొత్తపల్లి 54.83, మొగుళ్లపల్లి 85.83, రేగొండ మండలంలో 83.59 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. నాలుగు మండలాల్లో 1,07,690 మంది ఓటర్లు ఉండగా 90,021 మంది ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లల్లో పురుషుల శాతం ఎక్కువగా నమోదైంది. 55,064 మంది మహిళ ఓటర్లు ఉండగా 45,745 మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. 52,624 మంది పురుష ఓటర్లకు గాను 44,274 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### అంతట అధికారపార్టీ బలపర్చిన అభ్యర్థులే

మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యం కనబర్చారు. మొదటి విడతలో 82 గ్రామపంచాయితీ లుండగా అందులో 9 సర్పంచులు ఏకగ్రీవం కాగా 77 స్థానాలకు ఎన్నికలు జరుగగా దాదాపు 44 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలుపొందారు. 21 స్థానాల్లో బీఆర్ఎస్, 3 స్థానాల్లో బిజెపి బలపర్చిన అభ్యర్థులు గెలువగా 6 స్థానాల్లో ఇండిపెండెంట్లు గెలుపొందారు. గణపురం మండలంలో 17 గ్రామపంచాయితీల్లో ఒక స్థానం కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవం చేసుకోగా మరో 13 చోట్ల ఆపార్టీ బలపర్చిన అభ్యర్థులే గెలుపొంది గణపురంలో మొత్తం 14 మంది అధికారపార్టీ అభ్యర్థులే సర్పంచులుగా ఉన్నారు. మొగుళ్లపల్లిలో 15 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు బరిలో నిలిచి గెలువగా మరో రెండు సర్పంచి స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. రేగొండలో 9మంది కాంగ్రెస్ అభ్యర్థులు సర్పంచులుగా గెలువగా 3 గ్రామాలు ఏకగ్రీవం అయ్యాయి. గోరికోత్తపల్లి మండలంలో 7గురు అధికారపార్టీ అభ్యర్థులు గెలువగా 3 గ్రామసర్పంచులను ఏకగ్రీవం చేసుకుంది.





# ప్రశాంతంగా మొదటి విడత పోలింగ్

## జిల్లాలో 83. 95 శాతం పోలింగ్ నమోదు

## జిల్లా ఎన్నికల అధికారి స్నేహ శబరీష్ వెల్లడి

**హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ జిల్లాలోని మూడు మండలాల్లో గురువారం ప్రశాంతంగా ముగిసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శబరీష్ తెలిపారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో గురు వారం ఉదయం ఏడు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ కావడంతో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భీమదేవరపల్లి మండలంలో ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు 21.73 పోలింగ్ శాతం నమోదు కాగా ఎల్కతుర్తి మండలంలో 18.66 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో 15.39 పోలింగ్ శాతం నమోదయింది. అదేవిధంగా ఉదయం 11 గంటల వరకు భీమదేవరపల్లి మండలంలో పోలింగ్ శాతం 55.46 నమోదు కాగా, ఎల్కతుర్తి మండలంలో 50.18 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో పోలింగ్ 43.49 నమోదయింది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు భీమదేవరపల్లి మండలంలో 82.61 పోలింగ్ శాతం నమోదవగా, ఎల్కతుర్తి మండలంలో 86.17 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో 72.75 పోలింగ్ శాతం నమోదయిందన్నారు. హనుమ కొండ జిల్లాలో మొదటి విడతలో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడు మండలాలకు సంబంధించి మొత్తం 83.95 పోలింగ్ శాతం నమోదైనట్లు వెల్లడించారు. మూడు మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా సాగినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సాగినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్త్ నిర్వహించారు. మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం. భీమదేవరపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 40,897 మంది ఉండగా, 33,783 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.61 శాతం నమోదు అయింది. ఎల్కతుర్తి మండలంలో మొత్తం ఓటర్లు 31915 మంది ఉండగా, 37,621 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 86.55 శాతం నమోదు అయింది. కమలాపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 55,839 మంది ఉండగా, 46,599 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.45 శాతం నమోదు అయినట్లు కలెక్టర్ వెల్లడించారు.

# మంత్రి కొండా సురేఖపై నాన్ బెయిలబుల్ వారెంట్

## జారీ చేసిన నాంపల్లి కోర్టు

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త :** కెటిఆర్‌పై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినందుకు, కొండా సురేఖపై పరువు నష్టం దావా పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్ విచారిస్తూ, కొండా సురేఖ ప్రత్యక్షంగా కోర్టుకు హాజరు కాకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన నాంపల్లి కోర్టు న్యాయమూర్తి .ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 5వ తేదీ, 2026 సంవత్సరం లోపు కొండా సురేఖ నేరుగా కోర్టులో హాజరు అవ్వాలని, లేనిపక్షం లో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసి పోలీసులు ఆమెను కోర్టులో హాజరు పరచాలని నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది.



## గీసుగొండ మండలంలోని వంచనగిరి ప్రచారంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి.

గీసుగొండ ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా గీసుకొండ మండలంలోని ఖివంచనగిరిఖి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి "కొమ్ముల రాజమణి" ప్రభాకర్



అదేవిధంగావార్డు సభ్యులను కూడాఅత్యధిక మెజారిటీతో ఓటర్లు ఎన్నుకోవాలని శాసనసభ్యులు కోరారు. గ్రామాలు అభివృద్ధి చెందాలి అంటే ప్రభుత్వం ఏ పార్టీ అయితే ఉంటుందో అదే పార్టీకి సంబంధించిన సర్పంచిని ఎన్నుకోవాలి . లేనిచో గ్రామ అభివృద్ధి కుంటుపడుతుంది. తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం పరకాల నియోజకవర్గంఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కాబట్టి ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే ముఖ్యమంత్రి కానీ ఎమ్మెల్యే కానీ ఆ గ్రామం పై ప్రత్యేక శ్రద్ధను పెట్టి అభివృద్ధి పథంలో నడిచే విధంగా చూస్తాము. మీ గ్రామానికి కావలసిన అన్ని సదుపాయాలను సమకూరుస్తామన్నారు .కాబట్టి తప్పనిసరిగా కాంగ్రెస్ సర్పంచిని వార్డు మెంబర్లను కూడా గెలిపించుకోవాలి అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల ఇన్చార్జీలు గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు ప్రజలు అధిక మొత్తంలో పాల్గొన్నారు.

## ఉద్యోగం వదిలి ప్రజాసేవకోసం వచ్చా..

### - బ్యాట్ గుర్తుకు ఓటువేసి మెజార్టీతో గెలిపించాలి

బచ్చన్నపేట, డిసెంబరు 11 ప్రభాతవార్త :

అంగన్వాడీ టీచర్ ఉద్యోగంకు రాజీనామా చేసి ప్రజా సేవకై వచ్చానని, ప్రజలు, మహిళలు ఆదరించి బచ్చన్నపేట సర్పంచ్‌గా గెలిపించాలని



కోరుతూ కర్రె కౌసల్య ఓటర్లను కలిసి ఒక్కతే విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం ఇందిరానగర్ ఇంటింటా ప్రచారంలో ఆమె మాట్లాడుతూ ఊరి సమస్యలు పరిష్కరించాలన్న ఆశయంతో ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వాహణ, డ్రైనేజీ కాల్వల మరమ్మత్తు, రోడ్లపైకి మురుగు నీరు రాకుండా చర్యలు, వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా కృషి చేస్తామన్నారు. పాలకులు మారుతున్నా బచ్చన్నపేటలో ప్రజలు ఇబ్బందులకు గురికావడం తప్పడం లేదన్నారు. అందుకే ఊరి బాగుకోసం సర్పంచ్‌గా పోటీ చేస్తున్నామన్నారు. నా ఉద్యోగం పోయినా పర్వాలేదని ముందుకు వచ్చి నీతి నిజాయతీగా ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో ఓట్లు అడుగుతున్నానని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు తనను ఆదరించి... ఆశీర్వదించి సర్పంచ్ గెలిపించాలని కోరారు. ప్రచారంలో యువత, మహిళలు,యువత తనకు మద్దతు ప్రకటించాలని వేడుకున్నారు.

## గ్రామ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

### - కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అర్జుల జ్యోతిమధుసూదన్‌రెడ్డి

తరిగొప్పుల, డిసెంబరు 11 ప్రభాతవార్త :

సర్పంచిగా తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అర్జుల జ్యోతి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తరిగొప్పుల మండలపరిధిలోని కనీలకుంట్లలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉంగరం గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామ సంక్షేమానికై అహర్నిశలు పాటుపడతానని, విద్య, ఉపాధి తదితర రంగాల అభివృద్ధి, కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో వగలబోయిన యాదగిరి, పండుగ కనకయ్య, చిలివేరు సంపత్, పోచయ్య, శివ కుమార్, సంపత్ నాయక్, మంద చంద్రయ్య, కల్వరాజు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సంక్షేమ అభివృద్ధికై పాటుపడుతా

### - పోతారం సర్పంచ్ అభ్యర్థి సుంకు అంజయ్య

తరిగొప్పుల, డిసెంబరు 11 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండల పరిధిలోని పోతారం గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి సుంకు అంజయ్య ప్రచారంలో



దూసుకుపోతున్నారు. గ్రామ ప్రజలకు తమ అభ్యర్థన వ్యక్తం చేస్తూ, ప్రజాసేవ కోసం నిత్యం మీలోకలిసి ఉన్నామని, ఇకపై కూడా గ్రామ ప్రజల సమస్యలను నా సమస్యలు గా భావించి మీకు చేదోడుగా ఉంటానని పేర్కొన్నారు. గ్రామానికి సర్పంచిగా గెలిపించి గ్రామ అభివృద్ధి, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేసే అవకాశం ఇవ్వాలని, ఉంగరం గుర్తుకి ఓటు వేసి గెలిపించగలరని కోరారు.

## కాంగ్రెస్ అభ్యర్థి ముమ్మర ప్రచారం

తరిగొప్పుల, డిసెంబరు 11 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలంలోని అంకుశాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బైకని రమ బాలరాజు గెలుపుకై వందలాది మంది ప్రజలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి



మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తారని, కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. గ్రామ ప్రజలు అభివృద్ధి చేసుందుకు తమకు అవకాశం ఇస్తే స్వతహాగా అమ్మానాన్న పౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలే కాకుండా, అధికార ప్రభుత్వ సహకారంతో కూడా నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.

## పేద విద్యార్థినికి పదివేల ఆర్థిక సహాయం అందచేత

తరిగొప్పుల, డిసెంబరు 11 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలపరిధిలోని బొంత గట్టు నాగారం గ్రామానికి చెందిన ఇరుగు కనకయ్య కూతురు మెరీనా నిరుపేద కుటుంబంలో పుట్టి చదువుపై మక్కువతో ఉన్నత ప్రతిభ కనబరిచి ఈ సంవత్సరం అక్టోబర్ నెలలో ఎంబిబిఎస్ సీట్ సాధించింది. తన డాక్టర్ కల నెరవేరడానికి డబ్బులు అవసరంకావడటంతో సరస్వతీ పుత్రికకు కరుణించని లక్ష్మీ కటాక్షం అనేశీర్షిక ప్రచురితమైన కథనంపట్ల చూసి



చలించి అదే గ్రామ వాస్తవ్యుడైన సల్ల యాదగిరి, వ్యాపార నిమిత్తం హైదరాబాదులో ఉంటూ ముందుకు వచ్చి పేద విద్యార్థిని కుటుంబానికి గురువారం 10వేల రూపాయల ఆర్థిక సహా యం అందజేశారు. తనలాగే అందరూ అమ్మాయికల నెరవేరడానికి ముం దుకు వచ్చి సాధ్యమైనంత వరకు చేయూత అందించి సహకరించాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

## నాచావుకి ఆనలుగురే కారణం.

### పురుగుల మందు తాగిన గుంటుపల్లి రవి.

### పరుస్థితి విషమం.

మంగపేట డిసెంబర్11. ప్రభాతవార్త

మంగపేట మండలంలోని కొత్త మల్లూరు గ్రామానికి చెందిన గుంటుపల్లి రవి కొత్త మల్లూరు. పాత సమస్యలతో తనపై వ్యక్తిగత కక్షలు పెట్టుకుని కొందరు బెదిరిస్తున్నారని రవి అనే వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడటంతో అతన్ని హుటా హుటిన వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.



గత సంవత్సరం 2024 జూన్ లో మంగపేట మండలం పొదుమూరు గ్రామానికి చెందిన ఒక మహిళ నాకు పరిచయం కావడం జరిగింది. తను నాకు పెన్షన్ రావటం లేదు తన భర్త 2023లో యాక్సిడెంట్లో చనిపోయిందు నాకు పింఛన్ రావడం లేదు అని నాకు చెప్పింది ఇప్పుడు పెన్షన్ సైట్ ఓపెన్ కావడం లేదు. అని అతను ఆమెకి వివరించి చెప్పాను మా ఆయన పేరు మీద ప్రమాదవశాత్తు బీమా ఉన్నది నాకు డబ్బులు రాలేదు అని ఆమె నాకు వివరించి చెప్పింది తనను తీసుకొని ఎటునాగారం పిఎస్ లో పోస్టుమార్టం పంచినామా రిపోర్టులు తీసుకొని రావడం జరిగింది అలా ఆమెని నేను పాలసీ కోసం వరంగల్ ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కాడికి ఐదు నెలలుగా తిరగడం జరిగింది పొదుమూరు గ్రామానికి చెందిన.1. ఎర్రావుల రమేష్. డాక్టర్.2 ఎర్రావుల సమ్మయ్య. అమాలి. 3.పాణ్యం నర్సింగ్ రావు. స్టాలిన్ స్వామి..4. కలల రాంబాబు. ఆటో డ్రైవర్. అనే వ్యక్తులు . మా ఇద్దరి మీద అక్రమ సంబంధం ఉందంటూ పదే పదే ఊర్లో ప్రచారం చేయటం జరిగింది అదే కాకుండా ఆమెని ఊర్లో పంచాయతీ పెట్టి అతనికి నీకు అక్రమ సంబంధం ఉంది అతను మీ ఇంటికి రావద్దు వస్తే నీ మీద జరిమానా వేస్తాం లేదంటే కులం నుంచి బహిష్కరిస్తాం మా కులానికి రావద్దు అంటూ పంచాయతీలు పెట్టి ఇప్పటి నుంచైనా అతను మీ ఇక్కడికి వస్తే నువ్వు మా కులం నుంచి బహిష్కరిస్తాం అంటూ పంచాయతీలు పెట్టడం జరిగింది. నేను పాలసీ కోసం ఆల ఇంటికి వెళ్లడం జరిగింది. ఇదే అదునుగా తీసుకొని నన్ను కూర్చున్న వ్యక్తిని నలుగురు వ్యక్తులు వచ్చి ఈమెకి నీకు అక్రమ సంబంధం ఉందంటూ ఫోటోలు వీడియోలు తీసి రేపు పంచాయతీ పెడతం అందుకే వీడియోలు ఫోటోలు తీశామంటూ అక్కడి నుంచి వాళ్ళు వెళ్లిపోవడం జరిగింది. ఆ రోజు నుంచి నా మీద దుష్ప్రచారాలు చేస్తూ తప్పుడు ఆరోపానాలు నా మీద మోపుతూ నన్ని చిత్రహింసలకి గురి చేస్తూ నారు. నన్ను మానసికంగా వేడిస్తున్నారని ఆవేదన చెందారు. నా చావుకి కారణం. ఆ నలుగురే.1 ఎర్రావుల రమేష్ 2 ఎర్రావుల సమ్మయ్య 3 పాణ్యం నరసింగరావు స్టాలిన్..4. కలల రాంబాబు. ఆటో డ్రైవర్. నా చావుకి కారణం. అని సోషల్ మీడియాలో పెట్టాడంతో మండలంలో సంచలనంగా మారింది.

### ఎన్నికల కోడ్ ముగిసే వరకు

## విజయోత్సవాలు నిషేధం..

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

ఎన్నికల ఫలితాలు వచ్చినా ర్యాలీలు, బైక్ శోభాయాత్రలు పూర్తిగా నిషేధం అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తప్పవని, జిల్లాలో మూడు దశల పంచాయతీ ఎన్నికల పూర్తి ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోనే కొనసాగుతుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పేర్కొన్నారు. తొలి దశ ఫలితాలు వచ్చినా గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, డీజేలు వంటి వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని అన్నారు. కోడ్ కొనసాగుతున్నంత కాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాల్సిందేనని, నియమాలను అతిక్రమించే వారిపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. శాంతియుత వాతావరణం కోసం ప్రజలు, నాయకులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# చిట్యాల గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వండి

-సర్పంచ్ అభ్యర్థి తౌటం లక్ష్మి...

-ప్రచారంలో ముందున్న బిఆర్ఎస్ అభ్యర్థి తౌటం లక్ష్మి...

-అడుగడుగునా ఓటర్ల నీరాజనాలు..







**చిట్యాల, డిసెంబర్ 11, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల గ్రామ పంచాయతీని అన్ని హంగులలో అభివృద్ధి చేయడానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన తన ను అభివృద్ధి చేయడానికి తనకు అవకాశం ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన తౌటం లక్ష్మి అంతయ్య లు విజ్ఞప్తి చేస్తున్నారు. నీ మేరకు గురువారం బీసీ కాలనీ, రాంనగర్, చింతలపల్లి లలో ప్రచారాన్ని చేపట్టారు. తవటం లక్ష్మి చేపట్టిన ప్రచారానికి ఓటర్లు అడుగడుగునా హారతులతో నీరాజనాలు పలికారు. బిఆర్ఎస్ శ్రేణులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారు. అంకితభావం తో గ్రామ అభివృద్ధిని కాంక్షించి, ప్రజా సమస్యలను తమ సమస్యలుగా తీసుకొని పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. తౌటం లక్ష్మి ప్రచార కార్యక్రమాల్లో ముందుకు దూసుకుపోతున్నారు. మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ పాల్గొని, పార్టీ మద్దతు ప్రకటించారు. చిరకాల వాంఛగా మిగిలిపోయిన గ్రామస్తుల కోరిక మేరకు రామాలయ నిర్మాణం పనులను ప్రారంభించి, పూర్తి చేస్తామని, చలివాగు వరకు గల స్మశాన వాటిక మట్టి రోడ్డును బీటీ వేస్తామని హామీలు ఇచ్చారు. గ్రామంలోని యువతకు గ్రంథాలయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి, క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామంలోని వీధులన్నింటిలో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల కోసం ముందుకు వస్తున్న తనను ఆదరించి, ఆశీర్వదించి సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థి తౌటం లక్ష్మి అంతయ్య లు విజ్ఞప్తి చేశారు. ప్రత్యర్థులు చేస్తున్న అసత్యపు ప్రచారాలను నమ్మరాదని విజ్ఞప్తి చేశారు. ఈనెల 14న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా బ్యాటు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి తౌటం లక్ష్మి అంతయ్య, కుమారుడు తౌటం నవీన్, కోడలు జ్యోతి లు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు, నాయకులు ,కార్యకర్తలు, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## విద్యార్థినీలలో రక్తహీనత నివారణకు చర్యలు...

-గిరిజన బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి..

-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక



**కాటారం, డిసెంబర్ 11, ప్రభాతవార్త** విద్యార్థినీలలో రక్తహీనత నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రాథమిర ఆరోగ్య కేంద్రం కాటారం వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక అన్నారు. గురువారం కాటారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల కళశాలలో డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి సికిల్ సేమియా రక్తహీనత పరీక్షలను నిర్వహించి బాలికలకు మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా పర్సనల్ హైజిన్, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, హ్యాండ్ వాషింగ్, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వంటశాలను, స్టోర్ గదిని, వాష్ రూమ్‌లను, శానిటేషన్‌ను పర్యవేక్షించారు. శీతాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. పిల్లలకు ఇచ్చే ఆహారాన్ని ఎప్పటికప్పుడు వేడిగా వడ్డించాలని తెలిపారు. వండిన పాత్రలపై, నీటి పాత్రలపై మూతలు ఉంచాలని తెలిపారు. పిల్లలకు క్రీడల పట్ల, చదువు పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడుతాయని తెలియజేశారు. వైద్య ఆరోగ్య శిభిరంలో వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక, కళశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మీ, వైస్ ప్రిన్సిపాల్ సరిత, ఏఎన్ఎం శ్యామతల, స్టాఫ్‌నర్స్ అభినయ, విద్యార్థినీలు ఉన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతా..

-శంకరాంపల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కిషన్ నాయక్

-శంకరాంపల్లిలో కిషన్ నాయక్ ముమ్మర ప్రచారం



**కాటారం, డిసెంబర్ 11, ప్రభాతవార్త** గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు దూసుకు పోతున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయా గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి తమ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి దిశగా గ్రామాన్ని పయనించుటకు కృషి చేస్తామని వాగ్దానం చేస్తున్నారు. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం శంకరాంపల్లి గ్రామంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆశీష్షులతో సర్పంచ్ బరిలో నిలిచిన అజ్మీరా కిషన్ నాయక్ గత కొద్ది రోజుల నుండి విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటరులను కోరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందని ఓటర్లకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. గత 10ఏండ్ల పాటు కొనసాగిన బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి పట్ల దృష్టి సారించకపోవడంతో పాటు అభివృద్ధి నిధులను విడుదల చేయనందున అనేకమంది సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనించుటకు కృషి చేస్తానని అజ్మీరా కిషన్ నాయక్ హామీ ఇస్తున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సర్పంచ్‌గా తౌటం లక్ష్మిని గెలిపించాలి

-పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్



**చిట్యాల, డిసెంబర్ 11, ప్రభాతవార్త** చిట్యాల గ్రామ సర్పంచ్‌గా తౌటం లక్ష్మిని పద్మశాలి కులస్తులంత అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ తెలిపారు. చిట్యాల సర్పంచ్ బరిలో నిలిచిన తౌటం లక్ష్మికి పద్మశాలి కులస్తుల సంఘం తరఫున మద్దతు ప్రకటించారు. గ్రామాభివృద్ధి కోసం తౌటం లక్ష్మి-అంతయ్య గెలుపు అవసరమని అన్నారు. బీసీ వర్గానికి చెందిన మహిళను పద్మశాలి కులస్తులంతా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి ఆరేళ్ల సమ్మయ్య



**కాటారం, డిసెంబర్ 11, ప్రభాతవార్త** కాటారం మండలంలోని విలాసాగర్ గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బల పరిచిన ఆరేళ్ల సమ్మయ్య గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆరేళ్ల సమ్మయ్యకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని స్థానిక కాంగ్రెస్ నాయకులతో పాటు మండల పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి కలియ తిరిగి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బలపరిచిన ఆరేళ్ల సమ్మయ్య ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వారితో పాటు సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు, గంగారం మాజీ సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, విలాసాగర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..

-ప్రజా ప్రభుత్వంలో ప్రజలే పాలకులు...

-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**చిట్యాల, డిసెంబర్ 11, ప్రభాతవార్త** గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చిట్యాల మండల కేంద్రంలో గురువారం రాత్రి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వంలో ప్రజలే పాలకులని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు, రాష్ట్ర అభివృద్ధి గణనయంగా జరిగిందని స్పష్టం చేశారు. గత పది ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాధనాన్ని దోచుకుని రాష్ట్ర అభివృద్ధిని మార్చారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని పేర్కొన్నారు. మరింత అభివృద్ధి కోసం పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. చిట్యాల గ్రామపంచాయతీ అభ్యర్థి కటుకూరి పద్మను గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మార్కెట్ చైర్‌ఫర్సన్ గుమ్మడి శ్రీదేవి-సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్

మంథని ప్రభాతవార్త;

రామగుండం కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం మంథని మండలం గుంజపడుగు, నాగారం, చిల్లపల్లి, వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణ, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సదుపాయాలను పరిశీలించారు. ఓటింగ్ తరువాత, కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల వెల్లడి తరువాత కూడా ఎలాంటి అవాంఛనియా సంఘటనలు, గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, శాంతియుతంగా సాగుతున్నదా అనే అంశంపై ప్రత్యక్షంగా ఆరా తీసిన కమిషనర్, పోలింగ్ అధికారులతో మాట్లాడి అవసరమైన సూచనలు అందించారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సందర్భంలో ఓటర్లతో కూడా కమిషనర్ మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా




వెంటనే పోలీసు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఎన్నికల శాంతి భద్రత కోసం పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, ఓటర్లు భయ భ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

# దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

మంథని ప్రభాతవార్త;



దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూర కోటేష్ అన్నారు. గురువారం మంథని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మా గ్రామమైన లక్కేపూర్ గ్రామంలో ఎన్నికలో భాగంగా అందరూ కలిసికట్టుగా ఉండి గ్రామంలో ఎలాంటి గొడవలు రాకుండా ఎన్నికలు నిర్వహించాలని ఉద్దేశంతో ముందుకు వెళుతున్న తరుణంలో. పక్క గ్రామానికి చెందిన పర్వతాలు యాదవ్ అనే వ్యక్తి మా గ్రామంలోకి వచ్చి గోడులకు పాల్పడ్డాడని ఆయన ఆరోపించారు. ఎన్నికల అమలులో ఉండంగా మా గ్రామంలో ఉన్న ప్రజలను ఓటర్లను మద్యం డబ్బులతో ప్రలభ పెడుతుండగా మా గ్రామస్తులంతా మా గ్రామంలో ఎందుకు ఇలా ప్రజలను ప్రలోభ చేస్తున్నారని అడగగా తన నోటికి వచ్చిన బూతులు తిట్టడంతో అట్టి విషయాన్ని మా గ్రామస్తులు మాకు తెలపడంతో మేము సంఘటన స్థలానికి వెళ్లి నిలదీశామని అన్నారు. అక్కడే ఉన్న పర్వతాలు యాదవ్ మమ్ములను తిట్టి కొట్టడం జరిగిందన్నారు. తెల్లవారుజామున తోటగోపయిపల్లి గ్రామంలో ఉండే మా కుటుంబ సభ్యుడు కూర శంకర్ ను అతని కుమారుడిని పంచాయతీకి అని పిలిచి తీవ్రంగా కొట్టడంతో తలకు తీవ్ర గాయాలు అయినట్లు వారు తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మంథని సీఐ ఎస్ఐలు తోటగోపయ్య పల్ల కి వెళ్లి సదరు వ్యక్తిని పోలీసులు తీసుకువస్తామనుకునే లోపు పోలీసుల పైకి దురుసుగా ప్రవర్తిస్తూ గ్రామస్తులందరినీ పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేపించడంతోపాటు పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనీ తెలిపారు.. ఎన్నికల నిబంధన ప్రకారం రామగుండం కమిషనర్ పరిధిలో బిఎన్ఎస్ 163 అమలులో ఉండగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వాటికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపినప్పటికిని సదరు వ్యక్తి కావాలనే ఎన్నికలను ఇబ్బందికరంగా చేశాడని వెంటనే పోలీసులు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కాంగ్రెస్ పార్టీ సైతం అతడిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూర శంకర్, చాంద్ పాషా, కూర కుమార్, మంథని రవి తదితరులు పాల్గొన్నారు.

# మంథని మండలంలో సర్పంచులు వీరే

**-మూడు గ్రామాలు ఏకగ్రీవం ..31 గ్రామాలకు పంచాయతీ ఎన్నికలు**

**-తోట గోపయ్య పల్లిలో సర్పంచ్ తో సహా వార్డ్ మెంబర్లు ఏకగ్రీవం**

మంథని ప్రభాతవార్త;

మంథని మండలంలో 35 గ్రామపంచాయతీలు ఉండగా అందులో మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయిన విషయం తెలిసిందే. మూడు గ్రామపంచాయతీల లో తోటగోపయ్య పల్లి గ్రామంలో సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ గ్రామంలో ఎన్నికల సందడి లేదు. నాగారం సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణరెడ్డి, మైదుపల్లి సర్పంచ్ పంతంగి లక్ష్మణ్, తోటగోపయ్య పల్లి సర్పంచ్ దొబ్బల రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా గురువారం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విజేతలుగా వీరు నిలిచారు దీనిలో భాగంగా అడవి సోమనపల్లి సర్పంచ్ గట్టు దామోదర్ గౌడ్, బెస్తపల్లి సర్పంచ్ అరివెళ్ళి శ్రీనివాస్ భట్టుపల్లి సర్పంచ్ బూర గూండా స్వరూప, బిట్టుపల్లి గ్రామ సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్, చిల్లపల్లి గ్రామ సర్పంచ్ గోపు సంతోష్ కుమార్, చిన్న ఓదాల గ్రామ సర్పంచ్ నాగుల శారద రాజయ్య, దుబ్బపల్లి గ్రామ సర్పంచ్ ఎరవల్లి కృష్ణవేణి నరేష్ రావు, ఎక్లాస్ పూర్ గ్రామ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్ , గాజులపల్లి గ్రామ సర్పంచ్ కారంగుల సుధాకర్ గోపాల్ పూర్ గ్రామ సర్పంచ్ మేడ రాజయ్య , గుమ్మనూరు గ్రామ సర్పంచ్ చెరుకు తోట సురేష్, కాకర్లపల్లి గ్రామ సర్పంచ్ కనవేణ కొమురయ్య ,కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య, ఖాన్ సాయి పేట గ్రామ సర్పంచ్ మెరుగు సురేష్, ఖానాపూర్ గ్రామ సర్పంచ్ సంగం అరుణ గట్టయ్య, లక్కెపూర్ గ్రామ సర్పంచ్ ఈసంపల్లి లక్ష్మి ్శ్రీనివాస్ , మల్లారం గ్రామ సర్పంచ్ పోట్ల లక్ష్మి ్ వెంకట్ , మల్లెపల్లి గ్రామ సర్పంచ్ లక్కాకుల సతనారాయణ, నగరంపల్లి గ్రామ సర్పంచ్ నాతరి లత, నాగేపల్లి గ్రామ సర్పంచ్ గుమ్మడి నరసయ్య, పోతారం గ్రామ సర్పంచ్ ఎడ్ల ఆదిత్య, పుట్టపాక గ్రామ సర్పంచ్ కన్నూరి రాజబాబు, రచ్చపల్లి గ్రామ సర్పంచ్ కన్నవీన స్వప్న శ్రీనివాస్, సిరిపురం గ్రామ సర్పంచ్ గోదారి లక్ష్మి ్, సూరయ్యపల్లి గ్రామ సర్పంచ్ ఆర్ల నాగరాజు,ఉప్పట్ల గ్రామ సర్పంచ్ కాసిపేట వెంకటమ్మ, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ తోట పోచయ్య, విలోచవరం గ్రామ సర్పంచ్ కొండా రవీందర ర్, గా ఘన విజయం సాధించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నిష్పక్షపాతంగా

# ముత్తారం సర్పంచ్‌లు వీరే

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలో 15 గ్రామ పంచాయతీలకు మొదటి విడత పోలింగ్ గురువారం జరిగింది. ఇందులో ముత్తారం సుదాడి రవీందర్ రావు, ఖమ్మంపల్లి నక్క రాజేశ్వరీ, లక్కారం అత్తె చంద్రమోళి, సీతంపేట ఇండ్ల క్రిష్ణవేణి, జిల్లలపల్లి గడ్డం రాజేశం, హరిపురం మెంగాని సమత, మైదంబండ బియ్యాని శివకుమార్, దరియాపూర్ రాపల్లి రాజయ్య, పోతారం ఊట్ల చరణ్, మచ్చుపేట చిలువేరు జ్యోతి, రామకృష్టాపూర్ తాని ప్రభాకర్, పారుపల్లి చొప్పరి సంపత్, అడవీ శ్రీరాంపూర్ బొంతల అన్నపూర్ణ, కేశనపల్లి పెగడ తిరుమల, ఓడేడు పోతిపెద్ది కవిత సర్పంచ్‌లుగా విజయం సాధించారు.

## గిర్నిబావి ఎరువుల షాపుల ఆకస్మిక తనిఖీ



దుగ్గొండి, డిసెంబర్11,ప్రభాతవార్త

మండలంలోని గిర్నిబావిలో ఎరువుల షాపులను మండల వ్యవసాయ శాఖ అధికారి గాజుల శ్యాం గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా స్టాక్ రిజిస్టర్ రైతులకు అమ్మే రసీదు పుస్తకాలను పరిశీలించారు.క్రయవిక్రయాలు జరిగిన వెంటనే రైతులకు తప్పకుండా బిల్లు ఇవ్వాలన్నారు.ఎరువులను ఎంఆర్‌పి ధరలకు అమ్మాలన్నారు.కాలంచెల్లిన ధరలకు అమ్మాలన్నారు.కాలంచెల్లిన మందులు విక్రహించవద్దని అన్నారు.ధరల పట్టికలను షాపుల ముందు రాయాలన్నారు.ఎరువులను అధిక ధరలకు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



చెన్నారావుపేట, డిసె3ంబర్ 11, ప్రభాతవార్త

మండలంలోని అమీనాబాద్ గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన మురహరి ఆగమ్మ గురువారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆమె మృతదేహంపై పూలమాలవేసి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. వీరి వెం ట మార్కెట్ డైరెక్టర్ చిరా అశోక్, మాజీ ఉపసర్పంచ్ ఊరుగొండ లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దార రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కల్ చెడలో....

అలాగే మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో లో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఇటీవల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త రాజేందర్ తల్లి పెద్దమ్మల వెంకట నర్సమ్మ మరణించారు. గురువారం జరిగిన దశదిన కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిచెరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉప సర్పంచ్ వీరన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ముత్తారంలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్

### 82.75శాతం ఓటింగ్ నమోదు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని 15 గ్రామ పంచాయతీల ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా, మధ్యాహ్నం 1గంటకు ముగిసింది. మండలంలో మొత్తం 82.75 శాతం పోలింగ్ నమోదయ్యిందని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. మండలంలో 23,197 ఓటర్లు ఉండగా, ఇందులో 11,328 మంది పురుషులు, 11,868 మంది మహిళలు. కాగా, మొత్తం 19,195 ఓట్లు పోల్ అయ్యాయి. పోల్ అయిన ఓట్లలో 9,445 మంది పురుషులు, 9,750 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అధికారులు తెలిపారు. ఇందులో గ్రామాల వారిగా అడవీ శ్రీరాంపూర్‌లో 2538, దరియాపూర్‌లో 338, హరిపురంలో 520, ఇప్పలపల్లిలో 620, జిల్లెల్లపల్లిలో 463, కేశనపల్లిలో 1865, ఖమ్మంపల్లిలో 1932, లక్కారంలో 1384, మచ్చుపేటలో 1109, ముత్తారంలో 2901, మైదంబండలో 1178, ఓడేడులో 1848, పారుపల్లిలో 1063, పోతారంలో 774, సీతంపేటలో 662 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని వివరించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు కల్పించారు.

ములుగు వార్త

# మేడారంలో అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.









**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను, నిర్దేశిత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను, ఆలయ ప్రాంగణ ఫ్లోరింగ్ పనులను, రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అదనపు లేబర్ ను ఉపయోగించుకొని 24 గంటలు షిఫ్ట్ ల వారిగా పనులు చేయాలని, నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు..

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో తొలి విడత బసవరాజుపల్లి, పరశురాంపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరిశీలించారు. మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభం కాగా, ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నారని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయబడినట్లు ఎస్పీ వెల్లడించారు. ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని



పోలీసు బృందాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. అదనపు పోలీసు సిబ్బందిని కూడా మోహరించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలు స్వేచ్ఛగా, భయభ్రాంతులకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తిగా చేసినట్లు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ వివరించారు.

# మొగుళ్లపల్లి మండల సర్పంచ్‌లు వీరే...

-కాంగ్రెస్16, బిఆర్ఎస్ 8, బిజెపి 1 స్థానాల కైవసం..

-84.08 శాతం పోలింగ్ నమోదు..

**చిట్యాల(మొగుళ్ళపల్లి), డిసెంబర్ 11, ప్రభాతవార్త** స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొగుళ్ళపల్లి మండలంలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల గురువారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఉదయం చలి కారణంగా పోలింగ్ కొంత మందకొడిగా సాగింది. అనంతరం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఒంటి గంట వరకు 84.08 శాతం కూలింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారి సురేందర్ తెలిపారు. మండలంలో గుడి పహాడ్, బద్దంపల్లి పల్లి గ్రామాల సర్పంచులు కుమ్మరి సాంబయ్య, బద్దం రామ్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. మిగతా 24 గ్రామపంచాయతీలకు, ఎన్నికలు నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థులుగా 83 మంది పోటీపడ్డారు. 216 మంది వార్డు సభ్యులు ఉండగా 41 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యారు. మిగతా 175 మంది వార్డు సభ్యులకు ఎన్నికల నిర్వహించినట్లు ఎంపీడీవో సురేందర్ తెలిపారు. ఆకినపల్లి సర్పంచ్ గా కట్టంగూరు జ్యోతి సురేష్ రెడ్డి, అంకుషాపూర్ సర్పంచ్ గా కేతరాజు కవిత లింగయ్య, బంగ్లాపల్లి సర్పంచ్ గా కటంకూరి రవీందర్ రెడ్డి, చింతలపల్లి సర్పంచ్ గా కుమ్మరి నరేష్, ఎల్లారెడ్డిపల్లి సర్పంచ్‌గా నల్ల అరుణ, గణేష్‌పల్లి సర్పంచ్‌గా లింగంపల్లి పద్మ-తిరుపతిరెడ్డి, గుడిపహాడ్ సర్పంచ్‌గా కుమ్మరి సాంబయ్య ఏకగ్రీవం అయ్యారు. గుండ్లకర్తి సర్పంచిగా లింగంపల్లి సంజీవరావు, ఇప్పలపల్లి సర్పంచ్‌గా కేతు గ్రామంలో పల్లి శిరీష-తిరుపతిరెడ్డి, కాసులపాడు సర్పంచ్‌గా కురుమ ఐలయ్య, కోర్కి శాల సర్పంచ్‌గా అల్లె విజయ-సాంబయ్య, మెట్టుపల్లి సర్పంచి అభ్యర్థిగా మంద సుధాకర్, మొగుళ్లపల్లి సర్పంచ్‌గా వాట్ల విజయ- రవీందర్, ములకలపల్లి సర్పంచిగా నాంపల్లి శ్రీవాణి-రమేష్, మొట్లపల్లి సర్పంచ్‌గా వెంకట్ రెడ్డి, నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్‌గా దూకిరి మల్లయ్య,, పర్లపల్లి సర్పంచ్‌గా జోరుక సదయ్య, పాత ఇస్పేట బోయ గట్టయ్య, పెద్ద కోమటిపల్లి సర్పంచ్‌గా సప్పిడి ఇంద్ర, పిడిసిల్ల సర్పంచ్‌గా నైనా కంటి మమత-ప్రభాకర్ రెడ్డి, పోతుగల్లు సర్పంచ్‌గా బిజెపి అభ్యర్థి ఎలేటి తిరుపతి ఎన్నికయ్యారు. వేములపల్లి సర్పంచ్‌గా ఆరెల్లి రమేష్‌లు ఎన్నికైనట్లు ఎంపీడీవో సురేందర్ తెలిపారు. ఇది ఇలా ఉండగా రంగాపురం సర్పంచ్ అభ్యర్థుల మధ్య టై అవడంతో తిరిగి లెక్కింపు జరుపుతున్నారు.

## కొండగట్టులో అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

**మల్యాల, ప్రభాతవార్త** కొండగట్టు లో జరిగిన అగ్ని ప్రమాదంలో నిర్వాసితులైన బాధితులకు జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘం సభ్యులు, అనుబంధ హోల్ సేల్ వ్యాపారస్తులు చేయూత అందజేశారు, ఈ మేరకు లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ సంఘం అధ్యక్షులు దీటి అజయ్య ఆధ్వర్యంలో సర్వం కోల్పోయిన 8 కుటుంబాలతో పాటు మరో 15 కుటుంబాలకు కూడా లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ జగిత్యాల తరఫున నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అజీజ్ నూరి, ఉపాధ్యక్షులు కైలాష్ పతి, ప్రకాష్, కొక్కుల రమేష్, కాంధేశ్ శ్రీనివాస్, శ్రీనివాస్ ,దీటి లక్ష్మణ్, అశోక్, నాంపెల్లి మల్లన్న మార్వాడి గణేష్ పాల్గొన్నారు

## జాతీయ రహదారి 163 మల్లంపల్లి వంతెన మరమ్మత్తు.

వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపు సూచనలు పాటించాలన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** జాతీయ రహదారి 163 మల్లంపల్లి వద్ద వంతెన మరమ్మత్తు కొరకు శుక్రవారం, శనివారం ఉదయం 9.30 గంటల 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 4.30 గంటల వరకు ట్రక్స్, లారీలు, బస్సులు వ్యాన్లు, వాహనాలను గూడెంపాడు వయా పరకాల రేగొండ గాంధీనగర్ జంగాలపల్లి ద్వారా ట్రాఫిక్ మళ్లింపు చేయడం జరుగుతుందని, వాహనదారులు సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్లంపల్లి కెనాల్ బ్రిడ్జ్ వద్ద, పీఠాలతో పాటు అబట్‌మెంట్ ఎ1, ఎ2 పూర్తయ్యాయి. ప్రీకాస్ట్ గ్రిడర్‌ల ఏర్పాటును చేపట్టుటకు, గిర్డర్ లాంచింగ్‌లో భారీ క్రేన్‌లు మరియు పెద్ద రవాణా వాహనాలను మోహరించడంతో పాటు కాస్టింగ్ యార్డ్ నుండి బ్రిడ్జ్ సైట్‌కు గిర్డర్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని గూడెప్పాడ్ నుండి పరకాల, రేగొండ, గాంధీనగర్, జంగాలపల్లి మీదుగా ట్రక్కులు, లారీలు, బస్సులు, వ్యాన్‌లతో సహా ట్రాఫిక్‌ను ఈ సమయాల్లో వాహనాలు మళ్లించేలా ఏర్పాటు చేసి పనులు సజావుగా జరిగేలా చూడాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆ ప్రకటనలో అధికారులకు ఆదేశించారు.

## జిల్లాలో మొదటి ఫేజ్ పోలింగ్ 78.65శాతం.

మొత్తం 60, 361 ఓట్లలో పోలైన ఓట్లు 47,472.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికల పోలింగ్ 78.65 శాతం నమోదు అయింది. గోవిందరావుపేట, ఎస్.ఎస్. తాడ్వాయి, ఏటూరు నాగారం మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 60,361 ఓట్లు ఉండగా, 47,472 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 78.65 శాతం పోలింగ్ నమోదు అయింది. మండలాల వారిగా ఓటర్లు నమోదు అయిన పోలింగ్ శాతం. గోవిందరావుపేట మండలంలో మొత్తం ఓటర్లు 20,402 మంది ఉండగా, 15,501 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 75.98 శాతం నమోదు అయింది. ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలో మొత్తం ఓటర్లు 16,680 మంది ఉండగా, 13,928 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.50 శాతం నమోదు అయింది. ఏటూరు నాగారం మండలంలో మొత్తం ఓటర్లు 23,279 మంది ఉండగా, 18,043 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.51శాతం నమోదు అయింది.

## రెండో విడత పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలు నిషేధం.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ జిల్లాలో ఈ నెల 14న ఎన్నికలు జరుగనున్న వెంకటాపూర్ మండలం పరిధిలో ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటాపూర్ మండలం పరిధిలో 44 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో పై ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి. బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 12వ తేదీ శుక్రవారం సాయంత్రం 5.00 గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు పై మండలాల్లో మద్యం షాపులను, కల్లు దుకాణాలను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి

### 92.88 శాతం పోలింగ్ నమోదు

### జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో..జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతం గా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. గురువారం జిల్లాలోని ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట, ఆత్మకూర్ (ఎం), బొమ్మలరామారం, తుర్కపల్లి మండలంలో జరిగిన మొదటి విడుత ఎన్నికల సందర్భంగా...92.88 శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు.జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ, కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, పోలింగ్ అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 14, 17 తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను కూడా అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు......మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు కానీ ఎవ్వరు విజయోత్సవ ర్యాలీలు, జరుపుకోవద్దని,గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలు ఎన్నికలు జరిగిన తర్వాత కూడా, కోడ్ ముగిసిందని ప్రకటించే వరకు కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు.నియమ నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పని అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

### మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి రూరల్ డిసెంబర్ 11 ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా గురువారం భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చెక్క రాఘవేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అమరేందర్ గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి,బల్గూరి మదుసూదన్ రెడ్డి,మాజీ మున్సిపల్



చైర్మన్ లు పెంట నరసింహ, ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్,అబ్బగాని వెంకట్ గౌడ్, బీరు మల్లయ్య, కేశవపట్నం రమేష్, కస్తూరి పండు, మధు, దేవేందర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, ఇట్టబోయిన గోపాల్, ఏవిముజీబ్, తాడెం రాజశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నార్కెట్పల్లి మండలంలో ప్రశాంతంగా పోలింగ్



నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 11

నార్కట్పల్లి మండల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మొదటి విడత పోలింగ్లో మండలంలోని 27 గ్రామ పంచాయతీలలో గురువారం పోలింగ్ జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. మండలంలో మొత్తం 29 గ్రామపంచాయతీలు ఉండగా రెండు ఏకగ్రీవమయ్యాయి. 27 గ్రామపంచాయతీలలో గురువారం 89!! పోలింగ్ నమోదయింది. నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీలో 14 వార్డులలో పోలింగ్ ముగిసే సమయానికి 82!! ఓటర్లు తమ ఓటుహక్కులు వినియోగించుకున్నారు. నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ పట్టణ కేంద్రంలో రెండు గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల వరకు పోలింగ్ కొనసాగింది ఎన్నికల పోలింగ్ సరళిని ఏర్పాట్లను గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు ఐఏఎస్ అధికారి కోర లక్ష్మి పరిశీలించారు నార్కెట్పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సరళిని వార్డుల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్లను పోలీసు బందోబస్తు తదితర అన్ని అంశాలను ఆమె పరిశీలించారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మద్దతిచ్చిన 15 మంది అభ్యర్థులు, బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు ఆరుగురు,సిపిఐ ఒకరు,కాంగ్రెస్ రెబల్ ముగ్గురు సర్పంచులుగా గెలుపొందారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పట్టణంలోని 14 వార్డులలో కూడా అనూహ్యంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలుపొందడం అందరిని విస్మయానికి గురిచేసింది. ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్ బిఆర్ఎస్ సిపిఐ లు కూడా బిజెపి అభ్యర్థుల గెలుపు పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీలో 14 వార్డులలో బిజెపి బలపరిచిన అభ్యర్థులు గెలవడంతో ఉప సర్పంచ్ ఎన్నిక కీలకంగా మారనుంది. నార్కెట్పల్లి మండలంలో నిర్వహించిన ఎన్నికల సరళిని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎస్పి శరచంద్ర పవర్ పరిశీలించారు.పోలీసులు అన్ని పోలింగ్ కేంద్రాలలో కూడా బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత ఏర్పాట్లు చేశారు.





## పల్లెపహాడ్ సర్పంచ్‌గా సిపిఐ పార్టీ అభ్యర్థి గెలుపు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త డిసెంబర్ ॥** మొదటి దశ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం నార్కెట్పల్లి మండలంలోని పల్లెపహాడ్ గ్రామ సర్పంచ్ సిపిఐ పార్టీ అభ్యర్థి గా బరి లో దిగిన సంగిశెట్టి రాణమ్మా 185 ఓట్ల మెజారిటీ తో ప్రత్యర్థి పై గెలుపొందారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, మండల కార్యదర్శి పెండ్యాల శంకరయ్య, మండల సహాయ కార్యదర్శి వనం వాసు, గ్రామ శాఖ కార్యదర్శి ఆలకుంట నర్సింహా, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా ముస్కూరి నరసింహ

భూదాన్ పోచంపల్లి,డిసెంబర్11, ప్రభాత వార్త:



మున్సిపల్ కేంద్రంలోని దానస్తి ఫంక్షన్ హాల్ లో లయన్ క్లబ్ నూతన అధ్యక్షునిగా ముస్కూరి నరసింహ, ప్రధాన కార్యదర్శిగా రాపోలు వేణు, కోశాధికారిగా కర్ణాటక నరసింహ, ఉపాధ్యక్షులుగా బండారు లక్ష్మయ్య, రామిడి యాదిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా దుద్యాల రామకృష్ణ, కోఆర్డినేటర్ మంగళపల్లి రమేష్, రామిడి నరేందర్ రెడ్డి, గంజి బాలరాజ్, రచ్చ భాస్కర్, కూరపాటి స్వామి, ఏలే హరి శంకర్, సీత భాస్కర్, డైరెక్టర్లుగా కేసారం బాల్ రెడ్డి,వనం మనోహర్, సంగెం నవీన్, కుడికాల రామ్ నర్సింహ, రామిడి వెంకట్ రెడ్డి, రాపోలు శ్రీనివాస్, బోద్దుల పాండు, సిద్ధ గొని రాజ మల్లేష్ ఎన్నికవ్వడం జరిగింది.

## నూతన సర్పంచ్‌లు వీరే

.నాగారం డిసెంబర్ 11

మండలంలో జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలు గురువారం వెలువడ్డాయి. మండలంలో



మొత్తం 14 గ్రామపంచాయతీలు, 132 వార్డులు ఉండగా, వీటిలో 4 వార్డులు ఏకగ్రీవమైనాయి. కాగా 14 సర్పంచ్, 128 వార్డులకు ఎన్నికలు జరగగా....కాంగ్రెస్ అభ్యర్థులు-10, బీఆర్ఎస్-02, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ-01, స్వతంత్ర్య అభ్యర్థి 01 స్థానాన్ని గెలుసుకున్నారు. నాగారంలో బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల రామచంద్రారెడ్డి, వర్ధమానుకోటలో కాంగ్రెస్ అభ్యర్థి ఆకుల బుచ్చిబాబు, డి.కొత్తపల్లిలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థి దోమలపల్లి సంధ్యగోవర్ధన్, పసునూర్లో కాంగ్రెస్ అభ్యర్థి కమటం సునీత శ్రీనివాస్, పస్తాలలో కాంగ్రెస్ అభ్యర్థి బుక్క శ్రీను, ఫణిగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి ఎర్ర సావిత్రియాదగిరి, ఈటూరులో .మామిడిపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి అంబటి శ్రీనివాస్, మాచిరెడ్డిపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి వద్దె వెంకన్న, నాగారంబంగ్లాలో కాంగ్రెస్ అభ్యర్థి బయ్యం సుజాతవెంకన్న, లక్ష్మాపురంలో కాంగ్రెస్ అభ్యర్థి గుగులోతు రవీందర్‌నాయక్, శాంతినగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఎస్‌కె.షాహిన్‌యాకూబ్‌వలీ, నర్సింహులగూడెంలో బీఆర్ఎస్ అభ్యర్థి తరాల కవితఆంజనేయులు, పేరబోయినగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి గండమల్ల లక్ష్మయ్యలు తమ సమీప ప్రత్యర్థులపై విజయం సాధించారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

తుంగతుర్తి, డిసెంబర్ 11,

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మొదటి విడత ఎన్నికల సందర్భంగా పలు గ్రామాల్లో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ నర్సింహ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల లోజరుగుతున్న ఓటింగ్ ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం పోలింగ్ కేంద్రాల వద్ద పరిసరాలను పరిశీలించి సిబ్బందికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వారి వెంట అడిషనల్ ఎస్పీ జనార్ధన్ రెడ్డి, సీఐ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తాను

**ధర్మసాగర్ డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

ప్రజలు ఆశీర్వదించి ధర్మసాగర్ సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ధర్మసాగర్ గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి బక్క వజ్రమ్మ మాణిక్యం అన్నారు. గురువారం ప్రచారంలో భాగంగాఆమె మాట్లాడుతూ 35 సంవత్సరాలు ఆయుష్ డిపార్ట్మెంట్లో పనిచేశానని డిప్యూటీ డైరెక్టర్ గా గెజిటెడ్ హోదాలో రిటైర్ అయినానని నేను పనిచేస్తున్న సమయంలో నా వంతు కృషిగా ధర్మసాగర్ గ్రామానికి ఆయుష్ విభాగం సాంక్షన్ చేయడంలో కృషి చేశానని ఎన్నో అడ్డంకులు ఎదురైనా ప్రభుత్వంతో కొట్లాడి ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ తెప్పించానని అన్నారు. ప్రస్తుతం రిటైర్మెంట్ అయ్యానని ప్రజలకు గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో సర్పంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నానని గ్రామ అభివృద్ధి కోసం నేను సాయ శక్తుల కృషి చేస్తానని ప్రభుత్వ పథకాలు రైతులు మహిళలు యువజనులు వృద్ధులకు అందేలా పాటుపడతానని ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులు అభివృద్ధి పనుల కోసం ముందు వెనుక అయినా కూడా తమ సొంత ఖర్చులతో అభివృద్ధికి



పూనుకుంటానని డబ్బు సంపాదన కోసం సర్పంచ్ అభ్యర్థిగా రావడం లేదని గ్రామ అభివృద్ధి సంక్షేమం సేవ చేయడం కోసం వస్తున్నానని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా ఎలక్షన్ కమిషన్ నాకు లేడీస్ పర్స్ గుర్తు కేటాయించిందని ధర్మసాగర్ ప్రజలు ఆశీర్వదించి లేడీస్ పర్స్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించి గెలిపించగలరని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని మనవి చేశారు.

## పదో తరగతి పరీక్ష షెడ్యులు మార్చాలి

**వరంగల్ డి ఈ ఓ ఆఫీస్ సూపర్డెంట్ సూపర్డెంట్ జ్యోతి కి పిడిఎస్యు వినతి**

**డిసెంబర్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఈరోజు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో 10 తరగతి పరీక్షల షెడ్యూల్ మార్చాలని కోరుతూ వరంగల్ డీఈవో ఆఫీస్ సూపర్డెంట్ జ్యోతి కి పి డి ఎస్ యు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ ఈనెల 8వ తారీఖున పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ను బోర్డ్ ఆఫ్ సెక్రెటరీ ఎడ్యుకేషన్ ప్రకటించింది. ఈ సందర్భంగా వచ్చే ఏడాది మార్చ్ 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని బోర్డు డైరెక్టర్ వి.పి శ్రీహరి షెడ్యూల్ రిలీజ్ చేశాడు. తెలంగాణ రాష్ట్రంలో 5.27 లక్షల మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు వీరందరూ కూడా పరీక్షలకు సిద్ధంగా ఉన్నారు. ఈ పరీక్షల షెడ్యూల్ ను పరిశీలిస్తే నెలకు పైగా పరీక్షలు నిర్వహిస్తున్నారు. దీన్ని గమనిస్తే ఒక్కొక్క పరీక్షకు మధ్య 3 నుంచి 5 రోజులు సెలవులు వస్తున్నాయి. కనుక దీనివలన విద్యార్థులలో పరీక్షల పట్ల




శ్రద్ధ తగ్గుతుంది మరియు కొంతమంది మంది విద్యార్థులలో మానసిక ఒత్తిడి, భయాందోళన పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. కనుక పాత పద్ధతి లాగె,ఒక్కో పరీక్షకు 1లేదా 2 రోజులు సెలవు ఉంటే సరిపోతుంది అన్నారు. కావున పరీక్షల షెడ్యూల్ సవారించి విడుదల చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా తరపున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమం లో పి డి ఎస్ యూ రాష్టా నాయకులు డి. శ్రీకాంత్, జిల్లా నాయకులు వి. ప్రకాష్, పి. సికెందర్, వి. రాజేష్ పాల్గొన్నారు.

# పోటెత్తిన ఓటర్లు

**పెరిగిన పోలింగ్ శాతం**

**ప్రశాంతంగా కొనసాగిన పోలింగ్ సరళి**

**ఫలించిన అధికారుల వ్యూహాలు**

**స్వగ్రామాల్లో ఓటేసిన ప్రజా ప్రతినిధులు**

**యాదాద్రి భువనగిరి జిల్లాలో 92.88 శాతం పోలింగ్**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

: యాదాద్రి భువనగిరి జిల్లాలో పంచాయతీ ఎన్నికల పోలింగ్ శనివారం పూర్తిస్థాయిలో ప్రజాస్వామ్యోత్సవాన్ని తలపించింది. ఉదయం 7 గంటలకే చాలా మండలాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల క్యూలు కనిపించాయి. మధ్యాహ్నం తర్వాత వేడి తగ్గడంతో యువత నుంచి మహిళల వరకు కేంద్రాలవైపు భారీగా తరలి వచ్చారు. చివరకు మొత్తం 92.88 శాతం పోలింగ్ నమోదు కావడం జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగాచర్చనీయాంశమైంది.

**ప్రశాంతంగా కొనసాగిన పోలింగ్ సరళి**

..జిల్లాలోని తొలి విడత ఆత్మకూరు, ఆలేరు, యాదగిరిగుట్ట ,తుర్కపల్లి, బొమ్మలరామారం, రాజాపేట మండలాల్లో ఎన్నికల నిర్వహించారు . తొలి విడత 1503 గ్రామపంచాయతీలకు 12 86 వార్డు స్థానాలకు గాను ఎన్నికల అధికారి ఎన్నికల నిర్వహణకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదటి విడత 16 గ్రామ పంచాయతీలు, 243 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 137 గ్రామపంచాయతీ స్థానాలకు 397 మంది అభ్యర్థులు, 1040 వార్డులకు గాను2436 మంది పోటీపడ్డారు . శనివారం జరిగిన పోలింగ్లో ఎటువంటి గందరగోళం లేకుండా ఓటింగ్ ప్రశాంతంగా సాగింది. ఆయా పార్టీల అనుయాయుల మధ్య చిన్నపాటి వాగ్వాదాలు చోటుచేసుకున్నా, పోలీసులు వెంటనే జోక్యం చేసుకోవడంతో పెద్ద సమస్యలు తలెత్తలేదు. ఫలించిన అధికారుల వ్యూహాలు..ఈసారి ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరగడానికి అధికార యంత్రాంగం తీసుకున్న ముందస్తు చర్యలు ప్రధాన కారణమని అధికారులు చెబుతున్నారు.గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఓటర్ల జాబితాలను పారదర్శకంగా ప్రదర్శించడం,స్వచ్ఛందసేవకులను నియమించి ఓటర్లను ప్రోత్సహించడం,ప్రతి కేంద్రాన్ని మైక్రో అబ్జర్వర్లు, వెబ్‌కాస్టింగ్ పర్యవేక్షణతో కవర్ చేయడం,మహిళల కోసం స్పందన కేంద్రాలు, ప్రత్యేక షెడ్లు ఏర్పాటుఈ చర్యలు ఓటర్లలో నమ్మకం పెంచి పోలింగ్ శాతాన్ని మరింత పెంచాయి.

ఏ మండలంలో ఎంత పోలింగ్...జిల్లాలో మొత్తం లక్ష 44 వేల 483 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించారు. తొలి విడత ఎన్నికలు జరుగుతున్న మండలాల్లో 1,55వేల552 మంది ఓటర్ల కుగాను 1,44,483 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆలేరు మండలంలో 20వేల 998మంది ఓటర్ల కుగాను 18వేల,912 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఆత్మకూరు మండలంలో 24 వేల 948 మంది ఓటర్లకుగాను 23వేల 245 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బొమ్మలరామారం మండలంలో 27వేల180 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా అందులో 25వేల692 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు .రాజాపేట మండలంలో 29వేల 145 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 26వేల684 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు .తుర్కపల్లి మండలంలో 26వేల361 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా 24వేల789 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. యాదగిరిగుట్ట మండలంలో 26వేల920 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా అందులో 25 వేల 161 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు .మండలాలవారీగా పరిశీలిస్తే పోలింగ్ సరళి ఆసక్తికరంగా కనిపిస్తోంది.అత్యధిక పోలింగ్ బొమ్మలరామారం మండలంలో నమోదు అయింది.ఈ మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం నుంచే ఓటర్లు భారీ సంఖ్యలో కేంద్రాల వద్ద కనిపించారు. గ్రామ పెద్దల, యూత్ సంఘాల చురుకైన పాల్గొనడం, రవాణా సౌకర్యాల కల్పన ఈ మండలంలో పోలింగ్ శాతాన్ని రాష్ట్ర స్థాయిలోనే అధికంగా నిలిపింది. జిల్లాలో అత్యధికంగా 94. 53 శాతం నమోదయింది .అత్యల్ప పోలింగ్ ఆలేరు మండలంలో నమోదు అయింది.పట్టణ ప్రాంతానికి సమీపం కావడంతో ఉదయం,మధ్యాహ్నం ఓటర్లు తక్కువగా రావడం కనిపించింది.బయట ఉద్యోగాలకు వెళ్లిన యువత పెద్ద సంఖ్యలో ఉండటంఈ అంశాలు ప్రభావం చూపడంతో పోలింగ్ ఇతర మండలాలతో పోలిస్తే తగ్గింది.






## ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్పీ

**.నూతనకల్.. డిసెంబర్ 11 ప్రభాతవార్త..**



మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రక్రియ లెక్కింపు ను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ ఎస్పీ నరసింహులు గురువారం పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని గ్రామంలో అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడం కోసం పౌరుల సామరస్యం,సమన్వయం ముఖ్యమని తెలిపారు. చట్టబద్ధంగా జరిగిన ఎన్నికల ఫలితాలను ప్రతిఒక్కరూ గౌరవించాలని కోరారు.ఎవ్వరూ ప్రతీకార చర్యలకు పాల్పడవద్దని పేర్కొన్నారు.ముఖ్యంగా యువకులు కేసుల్లో చిక్కుకొని తమ బంగారు భవిష్యత్తుని ఆగం చేసుకోవద్దు అని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి,సీఐ నరసింహారావు, ఎమ్మార్వో శ్రీనివాస్ రావు ఎంపీడీవో సునీత ఎస్సై నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో గెలుపొందిన సర్పంచులు

**మద్దిరాల/ డిసెంబర్ 11:ప్రభాత వార్త**

:కాంగ్రెస్ పార్టీకి చెందిన 8 మంది సర్పంచులు గుమ్మడవెల్లి చెవిటి లింగమ్మ మెజార్టీ 173 రెడ్డిగూడెం తీగల ఉపేంద్ర వెంకన్న మెజార్టీ 96 రామచంద్రపురం బోయిని శ్రీదేవి తిరుమలేష్ 38 చౌవుల తండా భానోత్ అఖిల నాగు నాయక్ మెజార్టీ 79 గోరంట్ల అంగిరేకుల రామ్మూర్తి యాదవ్ 115 కుక్కడం మద్దెల మల్లమ్మ 210 బిఆర్ఎస్ కు చెందిన 8 మంది సర్పంచులు తూర్పు తండా వీరన్న ఒకటి చందుపట్ల పాల్వాయిక్ కరుణాకర్ 95 జి కొత్తపల్లి మునగాల భాస్కరరావు 125 కుంటపల్లి కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి 40 మల్లు కళింగ రెడ్డి 18 గుట్ట కింది తండా ఏకగ్రీవం రమేష్ ముకుందాపురం మీసాల సాగరిక మోహన్ 265 మద్దిరాల రాంపాక నాగరాజు మెజార్టీ 57 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు

# ఆలేరు మండలంలో కాంగ్రెస్ జోరు

**ఆలేరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

:తెలంగాణ రాష్ట్ర 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆలేరు మండలంలో రాజకీయ వేడి పెరిగింది. మండలానికి చెందిన 16 గ్రామ పంచాయతీలలో బైరాం నగర్ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థి కంపరాజు వెంకటేశ్వరరాజు ఎవరూ ప్రత్యర్థిగా నిలవకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మిగిలిన 15 గ్రామ పంచాయతీ ఎన్నికలు గురువారం నిర్వహించగా, కాంగ్రెస్–బీఆర్ఎస్ మధ్య నువ్వానేనా అనేట్టుగా పోటీ చోటుచేసుకుంది. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 8 సర్పంచ్ స్థానాలు, బీఆర్ఎస్ 6 స్థానాలు, సీపీఐఎం 1 స్థానం కైవసం చేసుకున్నాయి.కాంగ్రెస్ గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు పటేల్ గూడెం, గ్యార కుమారస్వామి కందిగడ్డ తండా, బోరి లాల్ సాయి గూడెం, గ్యార కవిత సంపత్,మందనపల్లి సిరామర్తి రేణుక నర్సయ్య,కొల్లూరు జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి,శారజీపేట కాంతి మధు,గొలనుకొండ యదిరెడ్డి,మంతపురి పసుల సతీష్ రెడ్డి ,బీఆర్ఎస్ గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు కొలనుపాక బెదరబోయిన యాకమ్మ వెంకటేష్,శ్రీనివాసపురం వడ్ల శోభన్ బాబు, రాఘవాపురం పరిదే మమతా సంతోష్ గుండ్లగూడెం ఏ.సి.రెడ్డి మంజుల మహేందర్ రెడ్డి,టంగుటూరు జుకంటి అనిల్ కుమార్, శర్బనపురం మొగులగాని నర్సయ్య,మొత్తం ఫలితాలు కాంగ్రెస్ – 9,బీఆర్ఎస్ – 6సీపీఐఎం – 1

# పంచాయితీ ఎన్నికల నిర్వహణకై పకడ్బందీ ఏర్పాట్లు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

*వరంగల్ క్రైం డిసెంబర్ 11 ప్రభాతవా*

పంచాయితీ మొదటి విడత ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ మండలాల్లో జరిగే మొదట విడత గ్రామ పంచాయితీ ఎన్నికల బందోబస్తు నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ



2వేలకు ఎన్నికలకు పైగా పోలీసులను వినియోగించడం జరుగుతోందని అన్నారు. ముగ్గురు డిసిపిలతో పాటు ఐదుగురు అదనపు డిసిపిలు, 13మంది ఏసిపిలు, 28మంది ఇన్స్‌స్పెక్టర్లు,122 మంది ఎస్.ఐలు, 412 మంది ఏ.ఎస్.ఐ/హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు 1154,హోంగార్డ్స్ 285 మంది వీరితో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్ విభాగాలకు చెందిన సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎన్నికలు అదనపు డిసిపి స్థాయి పర్యవేక్షణలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ నియమించడం జరిగిందని, ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసిపి స్థాయి అధికారిని ఇంచార్జ్‌గా వుంటారని. రూటు మొబైల్స్ టీంలు, షాడో పార్టీలు,ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ఎస్.ఐ/ఏ.ఎస్.ఐతో పాటు హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హోంగార్డులు విధులు నిర్వహిస్తారని అన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో, మొబైల్ పార్టీలు నిరంతరం పెట్రోలింగ్ పోలీస్ బృందాలు పెట్రోలింగ్ నిర్వహిస్తారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. ఎన్నిక నియామావళి అమలు నాటి నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎన్నికల వేళ ఎవరైన ఎన్నికలకు విఘాతం కలిగించే విధంగా ఎలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు ఎవరైన పాల్పడుతున్నట్లుగా సమాచారం అందితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# వరద బాధితులకు సహాయం అందించాలి

*వరంగల్ సిటీ డిసెంబర్11 ప్రభాతవార్త*

అక్టోబర్ మాసంలో మొంథా తుఫాన్ ప్రభావం వలన వరద నీటి లో మునిగి పోయిన లోతట్టు ప్రాంతాల బాధితులకు సహాయం అందివ్వాలని 40వ డివిజన్ కార్పోరేటర్ మరుపల్లి రవి ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ ను కోరారు.గత నెల అక్టోబర్ లో మొంథా తూఫాన్ వరద ప్రభావం తో 40 డివిజన్ లోని డికె నగర్, కొత్త కుమ్మరి వాడ, ఉప్పరోనికుంట తదితర ప్రాంతాలు నీట మునిగి ఆర్థికంగా నష్టపోయారు.వరుద బాధితులకు ఇంత వరకు సహాయం అందలేదని ఖిలా వరంగల్ తహసిల్దార్ కార్యాలయం ముందు వరద బాధితులతో కలిసి ధర్నా నిర్వహించారు.అనంతరం డి కె నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుండె రాజు తో కలిసి ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ కు వినతి పత్రం అందజేశారు.స్పందించిన తహసిల్దార్ వరద బాధితుల వివరాలను ప్రభుత్వ అధికారులకు పంపామని త్వరలోనే ఆర్థిక సహాయం అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరద బాధితులు తదితరులు పాల్గొన్నారు



# గీసుగొండ ఎన్నికల తీరు ఊపందుకున్న జోరు.

*గీసుగొండ. ప్రభాతవార్త*

.గ్రామపంచాయితీ ఎన్నికలలో భాగంగా గీసుకొండ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం హోరాహోరీగా జరుగుతుంది .గీసుగొండలో మూడు పార్టీల నుండి అభ్యర్థులు పోటీ చేసినప్పటికీ ఇద్దరు అభ్యర్థులు "చాద కొమరారెడ్డి" "రాజ్ కుమార్ " మధ్య పోటాపోటీగా ప్రచారం



కొనసాగిస్తున్నారు. మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే ఇద్దరు వ్యక్తులు ఒకే పార్టీకి (కాంగ్రెస్) చెందినవారు కావడం విశేషం.అలాగే ఇద్దరు జిల్లా నాయకులు కావడం ,మినిస్టర్ కు ,ఎమ్మెల్యేకు సన్నిహితులు కావడం ,ఇద్దరికీ మంచి రాజకీయ అనుభవం ఉండడం, ప్రజలలో కలిసిపోయే తత్వం, ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించే మనస్తత్వము ఉండటం చెప్పుకో తగినటువంటి విషయం.ఇప్పటివరకు ప్రచారం సమాన స్థాయిలో జరిగినప్పటికీ న్యాయ నిర్ణేతలు అయి ప్రజలు ఎవరికి పట్టం కడుతారు చూడాలి .ఏది ఏమైనప్పటికీ ప్రచారం మాత్రం చాలా ఘాటుగా, రసవత్తరంగా జరుగుతుంది.మండల కేంద్రంలో జరుగుతున్న ప్రచారం మీద రక్షక. యంత్రాంగం ఒక ప్రత్యేక దృష్టిని కూడా కేంద్రీకరించింది. ప్రస్తుతం వరకు ఎన్నికల ప్రచారం ప్రశాంతంగానే జరుగుతుంది .ఓటింగ్ సమయము వరకు పరిస్థితులు ఎలా ఉంటాయో వేచి చూడాలి .జిల్లా యంత్రాంగం ,నాయకులు, కార్యకర్తలు అధిక మొత్తంలో ఇద్దరి వైపున ప్రచారంలో నిమగ్నులైనారు.

# కేయూకు వేయికోట్ల రూపాయలు మంజూరు చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 11 ప్రభాతవార్త :*

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ విశ్వవిద్యాలయ శాఖ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయానికి ఒకవేయి కోట్ల రూపాయలను మంజూరు చేయాలని యూనివర్సిటీ రెండవ గేటు వద్ద రోడ్డెక్కి విద్యార్థులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షులు ఉబ్బటి హరికృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కేంద్రం అయినటువంటి ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వేయి కోట్ల రూపాయలు మంజూరు చేయడం స్వాగతిస్తున్నామని అదేవిధంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర వహించినటువంటి కాకతీయ విశ్వవిద్యాలయానికి కూడా వేయి కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 50సంవత్సరాలు పూర్తి చేసుకున్నటువంటి కాకతీయ విశ్వవిద్యాలయంలో కనీస వసతులు కూడా లేవని అదేవిధంగా ఇక్కడ చదివేటటువంటి విద్యార్థులు అందరూ కూడా గ్రామీణ ప్రాంత ఎస్సీ, ఎస్టీ ,బీసీ బడుగు బలహీన వర్గాల బిడ్డలని వాళ్ళు ఎన్నో ఆశలు పెట్టుకొని విశ్వవిద్యాలయానికి వస్తే కనీసం ఇక్కడ కనీస సదుపాయాలు కూడా అందుబాటులో లేవని వాపోయారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోనే కేవలం కాకతీయ యూనివర్సిటీలో ఉన్నటువంటి మహిళ ఇంజనీరింగ్ కళాశాలకు కనీసం వసతిగృహం కూడా లేకపోవడం బాధాకరమన్నారు, అలాగే 470 రెగ్యులర్ పోస్టులు ఉండగా వాటిని భర్తీ చేయకుండా విద్యార్థులకు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచడం కారణంగా విద్యార్థులందరూ ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే చాలా కోర్సులు కూడా సెల్ఫ్‌ఫైనాన్స్‌లో ఉన్నాయని వాటన్నిటిని కూడా రెగ్యులర్ చేయాలని హరికృష్ణ అన్నారు. అలాగే ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి కాకతీయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి ఇక్కడ ఉన్నటువంటి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కార్యదర్శి మేకల జ్ఞానేశ్వర్, ఉపాధ్యక్షులు ఫణీంద్ర, ఉమేష్, మధు, రవితేజ, మల్లేష్, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.






# నమస్తే" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

### సెప్టిక్ ట్యాంక్ వర్కర్లకు నమస్తే కార్యక్రమం"పై అవగాహన

*వరంగల్ సిటీ డిసెంబర్ 11 ప్రభాతవా*

డిస్లడ్జింగ్ ఆపరేటర్లు సెప్టిక్ ట్యాంక్ వర్కర్లు"నమస్తే (నేషనల్ ఆక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఏకో సిస్టమ్) కార్యక్రమాన్ని సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్ లు సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో




బుధవారం డి స్లెడ్జింగ్ ఆపరేటర్లు సెప్టిక్ ట్యాంక్ వర్కర్లకు నమస్తే కార్యక్రమం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మల వ్యర్థాలు నిర్వహించే సిబ్బందికి నమస్తే కార్యక్రమం ఎంతో ఉపయుక్తమని అన్నారు. మాన్యువల్ పద్ధతికి పూర్తిగా చెక్ పెట్టి, డ్రైన్స్ నుంచి వ్యర్థాలను యంత్రాలతోనే తొలగించాలని. ఇది కార్మికుల భద్రతకు, పరిశుభ్రత ప్రమాణాలకు అత్యంత అవసరమని అన్నారు. డీస్లడ్జింగ్ కార్యకలాపాలను సురక్షి తంగా, ప్రమాణాలతో నిర్వహించేందుకు ఎంపానెల్ చేసిన ఏజెన్సీ ద్వారా ఆపరేటర్లకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. మరింత సమర్థంగా సేవలు అందించేందుకు ప్రతి ఆపరేటర్‌కు మూడు వార్డులను కేటాయించి, ప్రతి మూడు నెలలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకుల డీస్లడ్జింగ్ తప్పనిసరిగా చేపట్టేలా షెడ్యూల్ రూపొందిస్తున్నామని చెప్పారు. సెప్టిక్ ట్యాంకు ఆపరేటర్లు టోల్ ఫ్రీ నంబర్ 11420 పై ప్రజల్లో చైతన్యం కలిగించి ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకు శుభ్రపరచుకునేలా ప్రోత్సహి ంచాలని తెలిపారు.అధికారులు, ఆపరేటర్లు సమన్వయంతో పనిచేసి నగరంలో పరిశుభ్రతను మెరుగుపరచాలని మేయర్ గుండు సుధారాణి సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎమ్ హెచ్ ఓ డాక్టర్ రాజేష్ ఆస్కీ ప్రతినిధి డాక్టర్ రాజ్ మోహన్, సానిటరీ సూపర్వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# ఫిజిక్స్ సెమినార్ పోస్టర్ ఆవిష్కరణ

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 11 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం ఫిజిక్స్ విభాగంలో ఫిబ్రవరి 6,7న జరిగే రెండు రోజుల సెమినార్స్ పోస్టర్స్‌ని కే యు వైస్ ఛాన్సలర్ ప్రో.కే.ప్రతాప్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మల్లం నవీన్, చిర్ర రాజు, పుల్లూరి సుధాకర్ విడుదల చేశారు. అడ్వాన్స్ మాలిక్యూల్స్ అండ్ మెటీరియల్స్ క్యారక్టరైజేషన్ అండ్ అప్లికేషన్స్ అనే అంశం మీద జరిగే రెండు రోజుల సెమినార్ కి ఆర్గనైజింగ్ సెక్రటరీగా హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డా.జి. మంజుల, కన్వీనర్‌గా ఎన్. వరలక్ష్మీ బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్స్ ప్రో. బి.వెంకట్రామ్ రెడ్డి, సి.జే. శ్రీలత, ఏ.రాజు, ఎం.నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



# మొదటి విడత పోలింగ్‌తీరును పరిశీలించిన అబ్జర్వర్, కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లాలోని చిల్పూర్, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, జఫర్‌గడ్, లింగాలఘణపురం మండలాల్లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం జరుగుతున్న మొదటి విడత పోలింగ్ తీరును ఎన్నికల అబ్జర్వర్ రవికిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ముందుగా కలెక్టరేట్ నుంచి వెబ్‌కాస్టింగ్ ద్వారా వివిధ మండలాల పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం లింగాలఘణపురం మండలం నెల్లుట్ల, రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అబ్జర్వర్ రవికిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించారు. ఈసందర్భంగా ఓటరు జాబితాలో ఓటర్లకు క్రమసంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్‌శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్‌లో నమోదు చేయాలని స్టేజ్-2 రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటిగంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటువేసేందుకు క్యూలో ఉన్న వారందరికి ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు.

– పోలింగ్ కేంద్రం సందర్శించిన అదనపు కలెక్టర్..:

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం రాఘవాపూర్ పోలింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు.

**–మధ్యాహ్నం ఒంటిగంట వరకు మండలాల వారీగా పోలైన ఓట్ల వివరాలు..:**

జిల్లాలోని చిల్పూర్‌లో మొత్తం 31129ఓట్లకు గాను పురుషులు 15380, మహిళా ఓటర్లు 15749మంది ఉన్నారు. ఉదయం 9గంటల వరకు 6,961ఓట్లు పోల్‌కాగా, 11గంటల వరకు 13,329ఓట్లు పోల్ నమోదు కాగా, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 23,719ఓట్లు పోల్ (76.20శాతం) నమోదు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారులు తెలిపారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్‌లో మొత్తం 26031ఓట్లకు గాను పురుష ఓటర్లు 12906, మహిళా ఓటర్లు 13124మంది ఉన్నారు. కాగా, ఉదయం



9గంటల వరకు 6767ఓట్లు నమోదు కాగా, 11గంటల వరకు 14362ఓట్లు, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 21184ఓట్లు పోల్ (81.38శాతం) నమోదు అయినట్లు తెలిపారు. అలాగే లింగాలఘణపురంలో మొత్తం 33356ఓట్లకు గాను పురుష ఓటర్లు 16323, మహిళా ఓటర్లు 17033 ఉన్నారు. కాగా, ఉదయం 9గంటల వరకు 6467ఓట్లు నమోదు కాగా, 11గంటల వరకు 16973ఓట్లు పోల్ కాగా, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 23500ఓట్లు (70.45శాతం) నమోదు అయినట్లు తెలిపారు. అదేవిధంగా రఘునాథపల్లిలో మొత్తం 42007ఓట్లకు గాను పురుష ఓటర్లు 20780, మహిళా ఓటర్లు 21226మంది ఉండగా, వారిలో ఉదయం 9గంటల వరకు 8619ఓట్లు నమోదుకాగా, 11గంటల వరకు 23248ఓట్లు పోల్ కాగా, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 33266ఓట్లు (79.19శాతం) నమోదు అయినట్లు తెలిపారు. జఫర్‌గడ్‌లో మొత్తం 33975ఓట్లకు గాను పురుష ఓటర్లు 16798, మహిళా ఓటర్లు 17176 ఉన్నారు. కాగా, ఉదయం 9గంటల వరకు 6127ఓట్లు నమోదు కాగా, 11గంటల వరకు 11874ఓట్లు పోల్ కాగా, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 29154 ఓట్లు (85.81శాతం) నమోదు అయినట్లు తెలిపారు. మొదటి విడతలో భాగంగా నిర్వహించిన ఎన్నికల్లో మొత్తం 1,66,497మంది ఓటర్లకు గాను పురుష ఓటర్లు 82,187ఉండగా, మహిళా ఓటర్లు 84,308మంది ఉన్నారు. వారిలో ఉదయం 9గంటల వరకు జరిగిన పోలింగ్‌లో 34941ఓట్లు నమోదు కాగా, 11గంటల వరకు 79,786ఓట్లు, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 1,30,823ఓట్లు (78.57శాతం) నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.







## జిల్లాలో పూర్తయిన మొదటి విడత ఎన్నికల ప్రక్రియ

**- 87.33శాతం పోలింగ్ నమోదు**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పూర్తిచేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. గురువారం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూర్, రఘునాథపల్లి, జాఫర్గడ్, లింగాలగణపురం మండలంలో జరిగిన మొదటి విడుత ఎన్నికల సందర్భంగా 87.33శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ, కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, పోలింగ్ అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలేత్తే అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈనెల 14, 17తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను కూడా అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.



# జనగామ వార్త

## పోస్టల్ బ్యాలెట్‌లో మార్పులు రావాలి..

**- టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు**

*జనగామ టౌన్, డిసెంబరు 11 ప్రభాతవార్త :*

ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వినియోగించుకోవడం అందరి భాధ్యతే అయినా రహస్యంగా వేయాల్సిన ఓట్ పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఇబ్బందిగా ఉందని, వీటిలో మార్పులు చేయాలని టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్రనాయకత్వం ఎన్నికల సంఘానికి ప్రాతినిధ్యం చేసినా మార్పులు రాలేదని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర్‌రావు ఒక ప్రకటనద్వారా తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన అవరోధం పోస్టల్ బ్యాలెట్‌లో పెన్ ద్వారా రైట్ గుర్తు వేయడం అనేది దీని స్థానంలో సాధారణంగా ఇచ్చే స్వస్తిక్ మార్క్ ఇస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. అదే విధంగా పోస్టల్ బ్యాలెట్‌లను అన్ని ఓట్లలో కలిపి లెక్కిస్తే గోప్యత ఉంటుందన్నారు. కానీ ఇప్పుడు పోస్టల్ బ్యాలెట్ ముందు లెక్కించడం వల్ల ఎవరు ఎవరికి వేశారో తెలిసిపోయి ఇబ్బందులు వస్తున్నాయని, ఈసందర్భంగఆ ఓటు వేయడానికి ఉపాధ్యాయులు ఆసక్తి చూపించడం లేదన్నారు. ఓటు వేయడానికి స్వస్తిక్ మార్క్ ఉపయోగించడం, పోస్టల్ బ్యాలెట్‌ను అన్ని ఓట్లతో కలిపి లెక్కిస్తే గోప్యత ఉంటుందని, ఈ రెండు మార్పులు చేయడం ద్వారా ఎన్నికల విధులలో ఉన్న ఉపాధ్యాయులు ఓటు వేయగలుగుతారని లేదంటే ఓటువేసి ఇబ్బందులు ఎదుర్కొనే కన్నా వేయకపోవడమే నయం అనే భావనలో ఉపాధ్యాయులు వున్నారని సూచించారు.




## గ్రామాభివృద్ధి.. ప్రజాప్రభుత్వంతోనే సాధ్యం

**-చిన్నరామన్‌చర్ల సర్పంచ్ అభ్యర్థిగా ప్రచారంలో దూసుకెళ్లుతున్న కావ్యశ్రీరెడ్డి**

*బచ్చన్నపేట, డిసెంబరు 11 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలోని చిన్నరామన్ చర్ల గ్రామంలో గ్రామపంచాయతీకి జరుతున్న సర్పంచ్ ఎన్నికల్లో పోటీచేస్తున్న కావ్య శ్రీరెడ్డి తన బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటా ఓటర్లను కలుస్తూ ప్రచారంలో దూసుకపోతున్నారు. బ్యాట్ గుర్తు కరపత్రాలను చేతిలో పట్టుకొని ఇంటింటికి వెళ్లి తనకు ఓట్లువేసి గెలిపించడం ద్వారా ప్రజా ప్రభుత్వం అధికార కాంగ్రెస్ పార్టీ సహకారంతో గ్రామ సమస్యలను పరిష్కరించడం, ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా సేవ చేస్తానని భరోసా కల్పిస్తూ పిన్నింటి కావ్య శ్రీరెడ్డి ముమ్మరంగా ప్రచారం సాగించారు. గ్రామంలోని వృద్ధులు మహిళలు, యువకులను, కలుస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజలను ఆకట్టుకుంటూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. గ్రామప్రజలు అధికార పార్టీ అభివృద్ధి వైపు ఉన్నారనే నమ్మకంతో సర్పంచ్ అభ్యర్థిగా బ్యాట్ గుర్తుపై ఓట్లు వేసి మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కలుస్తూ ప్రచారంలో దూసుకవెళ్తున్నారు.



# క్యాన్సర్ పై అవగాహన పెంచుకోవాలి

## ప్రముఖ క్యాన్సర్ వైద్యుత్ నిపుణులు భాస్కర్ రెడ్డి

నర్సంపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త

ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పై అవగాహన పెంచుకోవాలని ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ జి భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం గ్రీన్ స్టార్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో క్యాన్సర్ క్యాంపు ను ఏర్పాటు చేశారు. క్యాంపుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. జి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల వల్ల కెమికల్ తో కూడిన ఆహారం మరియు బయట నుండి తీసుకునే జంక్ ఫుడ్, ఆయిల్ ఫుడ్ వల్ల క్యాన్సర్ వస్తుందని బిపి షుగర్ లాగానే క్యాన్సర్ కూడా పెరుగుతుందని ఆహారపు అలవాట్లలో మార్పులు జీవనశైలిలో మార్పులు చేసుకుంటే క్యాన్సర్ ను నివారించుకోవచ్చని 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ప్రతి ఆరు నెలలకు ఒకసారి క్యాన్సర్ టెస్టులు చేసుకోవడం వల్ల మొదటి స్టేజీలో ఉన్నప్పుడే క్యాన్సర్ను గుర్తిస్తే ఆ రోగి రికవరీ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. కానీ మూడు నాలుగవ స్టేజికి క్యాన్సర్ వచ్చాక బయటపడడంతో రికవరీ అయ్యే అవకాశాలు తక్కువగా ఉంటున్నాయని అన్నారు. గ్రీన్ స్టార్



హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి 15 రోజులకు ఒకసారి క్యాన్సర్ డాక్టర్ అందుబాటులో ఉంటాడని ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సర్జన్ డా, బాలరాజు, డీఎంవో డాక్టర్ సిందూ, పిఆర్ఓ రవీందర్ రెడ్డి, డైరెక్టర్లు, గోనె యువరాజు, బీరం నాగిరెడ్డి, చారి పాల్గొన్నారు.

# మెలకువలు పాటించి వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడును

ఖానాపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త



రైతులు వ్యవసాయ సాగులో మెలకువలు పాటించి సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారిణి కె.అనురాధ అన్నారు . గురువారం రంగాపూర్ గ్రామంలోని మొక్కజొన్న చేల క్షేత్ర పర్యటన చేశారు. రైతులు మొక్కజొన్న విత్తనాలను జంట సాళ్ల పద్ధతిలో విత్తుకొని సాగు చేయాలని తెలిపారు. ఈ పద్ధతిలో, నీరు, ఎరువుల వాడకం తక్కువై అధిక దిగుబడులు వచ్చునని, తద్వారా రైతుకు లాభం చేకూరునని తెలిపారు. అలాగే మొక్కజొన్న పంటలో కలుపు యాజమాన్యం, పురుగుల, తెగుళ్ల యాజమాన్యం కీలకమని సూచించారు. అలాగే, వారధి మ్యాక్స్, కొత్తూరు రంగాపురం వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతులు తమ వరి ధాన్యాన్ని, ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణమైనటువంటి వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు విక్రయిస్తే, రైతుకు లాభం జరుగునని రైతులకు సూచించారు. యూరియా సరఫరాలో ఎలాంటి కొరతలేదని, పంట విస్తీర్ణమును అనుసరించి, పంటలకు సరిపడా యూరియా ప్రభుత్వం అందిస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, శాస్త్రవేత్తలు సూచించిన మేరకే యూరియా మరియు ఇతర ఎరువులను వాడాలని, తద్వారా పర్యావరణం, భూమి,అన్ని జీవరాసులు, మానవుల ఆరోగ్య సమతుల్యత సాధించగలమని తెలిపారు. ఈ పర్యటనలో వ్యవసాయ విస్తరణ అధికారి, ఖానాపూర్ క్లస్టర్ కె. చందన, మండల వ్యవసాయ అధికారి, ఖానాపూర్ బి . శ్రీనివాస్ ,రైతులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

## -స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ

చెన్నారావుపేట,డిసెంబర్11,ప్రభాతవార్త





ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ స్థానిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని మండల స్పెకర్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ అన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా గురువారం ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు ఎంపీడీవో వెంకట శివానంద్ అధ్యక్షతన శిక్షణ సమావేశం ఏర్పాటు చేశారు.మాస్టర్ ట్రైనర్ పిన్నింటి బాలాజీ రావు,చిప్ప పరమేశ్వర్ ఎన్నికల శిక్షణ ఇచ్చారు.సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, తహసిల్దార్ దిలావర్ అబీద్ అలీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు.పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,బూత్ వారీగా ఏర్పాట్లు,మౌలిక సదుపాయాల సమీకరణ,నూరు శాతం ఓటింగ్ పై అధికారులు శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.ఎన్నికల నిబంధనలు,ఎన్నికల కోడ్ అమలుపై స్పష్టమైన మార్గదర్శకాలను అందించారు.ఎన్నికల సమయంలో ప్రతి అభ్యర్థి, కార్యకర్త,ఓటరు తప్పనిసరిగా ఎన్నికల నియమాలను పాటించాలని సూచించారు.

# జనరల్ స్థానాలలో బీసీలను గెలిపించండి

## -బీసీ జేఏసీ జిల్లా చెర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట,డిసెంబర్ 11,ప్రభాతవార్త

గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలని బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ా జనరల్ స్థానాలలో బీసీ సర్పంచులుగా పోటీ చేస్తున్న వారిని బీసీలంతా ఒక్కటై ఐకమత్యంతో బీసీ అభ్యర్థులకు ఓటేసి అత్యధిక స్థానాలలో గెలిపించుకొని బీసీల రాజకీయ చైతన్యం చాటి చెప్పాలని కోరడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 ద్వారా బీసీలకు రాజకీయంగా రిజర్వేషన్లు అమలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 5,380 సర్పంచ్ స్థానాలు దక్కేవని అన్నారు. అలా కాకుండా జీవో నెంబర్ 46 ద్వారా బీసీ రిజర్వేషన్లు 17 శాతానికి తగ్గించి మోసం



చేసిందని ఆరోపించారు. బీసీలకు రావాల్సిన 3,400 బీసీ రిజర్వ్ స్థానాలను జనరల్ స్థానాలుగా మార్చారన్నారు. బీసీ రిజర్వేషన్లు అమలు కావాలన్నా, బీసీల తలరాతలు మారాలన్నా బీసీల ఓటు బీసీలకే వేసుకొని ఓటు మనదే.సీటు మనదే.అనే నినాదంతో సర్పంచ్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత బీసీలపై ఉందని అన్నారు.

# శబరిమల యాత్ర బస్సును సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త

భక్తులు శబరిమల యాత్ర బస్సును సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి తెలిపారు. ఆర్టీసీ నర్సంపేట డిపో నుండి శబరిమళ యాత్రకు అయ్యప్ప గురు స్వామి శానబోయిన నరేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు 14 న ఆదివారం రోజున మధ్యాహ్నం 02గంటలకు సూపర్ లగ్జరి బస్సు బయలుదేరి శబరిమళ యాత్ర లో వివిధ పుణ్య క్షేత్రాలు దర్శించుకుని తిరిగి 20న రోజున



నర్సంపేట చేరుకుంటుందని తెలిపారు.




## వైకుంఠధామానికి మొక్కలు అందించాలి



నర్సంపేట,డిసెంబర్ 11, ప్రభాతవార్త

నర్సంపేట మండలం నాగుర్లపల్లిలోని వైకుంఠధామాములో నిలువ నీడ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్న సంగతి తెలుసుకొని నర్సంపేట రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కాంటం భాస్కర్ని మర్యాదపూర్వకంగా కలిసి రూరల్ మండలంలోని నాగూర్లపల్లెకి చెందిన వైకుంఠధామానికి తక్షణమే మొక్కలు పంపిణీ చేసి ప్రజల నీడ కోసం కృషి చేయాలని వినతి పత్రాన్ని అందించారు.కమీషనర్ సానుకూలంగా స్పందించి వెంటనే వైకుంఠ దామాన్ని వీక్షించి అవసరమైనన్ని మొక్కలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బాల్ విహహ్ ముక్త్ భారత్ పై అవగాహన సదస్సు



చెన్నారావుపేట,డిసెంబర్11,ప్రభాతవార్త

చెన్నారావుపేట ఉన్నత పాఠశాలలో వందరోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం బాల్ విహావ్ ముక్తభారత్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి మాట్లాడుతూ బాలల హక్కులు,మహిళల పిల్లల అక్రమ రవాణా, బాల్య వివాహాలను అరికట్టాలన్నారు.బాల్యవివాహాల వలన నష్టాలు ఎలాంటి శిక్షలు ఉంటాయో,1098 చైల్డ్ హెల్ప్ లైన్ను ఉపయోగించుకోవాలన్నారు.సైబర్ నేరాలపై,మిషన్ వాత్సల్య పథకం,ఫోక్సో చట్టం,భేటీ బచావో బేటి పడావో,లింగ సమానత్వం,అలాగే 1930,100ల అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెడ్మాస్టర్ పోలేపల్లి రవి,ఉపాధ్యాయులు కిషోర్,శ్రీనివాస్ రెడ్డి,కౌసర్,ఆఫీసు సిబ్బంది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది

నర్సంపేట,డిసెంబర్ 11,ప్రభాతవార్త



మండలంలోని చంద్రయ్య పల్లి గ్రామంలో మాజీ సర్పంచ్,పార్టీ సీనియర్ నాయకులు అజ్మీరా పాపయ్య గుండె పోటుతో మృతిచెందగా వారి భౌతిక కాయాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి,మీ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యాన్ని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు,క్లస్టర్ బాధ్యులు,మండల నాయకులు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు,గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్షణ సూత్రాలను పాటించి సింగరేణి సంస్థను ఆదర్శంగా నిలపాలి

=కేటికే 8వ గనిలో అంగరంగ వైభవంగా రక్షణ పక్షోత్సవాలు

=ఏర్పాట్లపై హర్షం వక్తం చేసిన కమిటీ సభ్యులు



**భూపాలపల్లి, డిసెంబర్11, ప్రభాతవార్త** రక్షణ సూత్రాలను పాటించి సింగరేణి సంస్థను ఆదర్శంగా నిలపాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి, రక్షణ కమిటీ కన్వీనర్ వి శ్రీనాథ్ కోరారు. 56వ రక్షణ పక్షోత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8వ గనిలో వార్షిక రక్షణ పక్షోత్సవాల సందర్భంగా రక్షణ బృందం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా గని ఆవరణకు చేరుకున్న రక్షణ తనిఖీ బృందకు అడు గడుగునా గని కార్మికులు నిరాజనం పలికారు. డ్రోన్ కెమెరాతో పక్షోత్సవాల దృశ్యాలను బందించటం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులు విధిగా రక్షణ సూత్రాలను పాటించాలని, సంస్థ ప్రమాదాలు లేని సంస్థగా నిలపటం ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సంస్థలో రక్షణకు పెద్ద పీట వేస్తుందని, విధుల్లో నిర్లక్ష్యం వహించడం ద్వారా ప్రమాదాలు సంబవిస్తాయని అన్నారు. ప్రతి రోజు గని ఆవరణలో ఉద్యోగులు రక్షణపై ప్రతిజ్ఞ చేయటంతో పాటు ఆచరించాలని, తద్వారా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నిరోదించవచ్చని అన్నారు. సింగరేణి సంస్థలో ప్రమాదాల నివారణకు సేఫ్టీ అవేర్‌నెస్ కార్యక్రమాలను నిరంతరం చేపట్టడం జరుగుతుందని, రక్షణ ప్రధాన కర్తవ్యంగా సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా అడిచర్ల శ్రీనివాస్ బృందం సిపిఆర్‌పై చేపట్టిన లఘునాటిక చూపరులను ఆకట్టుకుంది. అనంతరం రక్షణపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ బృందం సభ్యులు ఎస్ లక్ష్మణ్, వి రాధాకృష్ణ, ఎం అప్సర్‌పాషా, ఎం కిరణ్‌కుమార్, కే అమరనాథ్, శ్రీనివాసరావు, డాక్టర్ రాహుల్, టి రాజన్న, ఏ రాజు, ఏ క్రాంతికుమార్, ఏరియా క్వాలిటి అధికారి కృష్ణప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఎర్రన్న ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు, ప్రాజెక్టు అధికారి బిక్షమయ్య, గని మేనేజర్ సునిల్‌కుమార్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనాద్, సంక్షేమాధికారి సాయికృష్ణ, గుర్తింపు, ప్రాతినిద్య సంఘాల నాయకులు ఎం రమేష్, బి మధుకర్‌రెడ్డి, ఫిట్ సెక్రటరీలు శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

## భూపాలపల్లి రూరల్ మండలంలో గండ్ర ప్రచారం

భూపాలపల్లి, డిసెంబర్11, ప్రభాతవార్త



గ్రామ పంచాయతి ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ బలపరచిన సర్పంచ్, వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలపించాలని కోరుతూ గురువారం భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు ప్రచారం నిర్వహించారు. రూరల్ మండలంలోని నేరేడుపల్లి, వజినేపల్లి, గొర్లవీడు, తండాలలో ప్రచారం నిర్వహించి కాంగ్రేస్ అభ్యర్ధులను గెలిపించాలని కోరారు. రెండేళ్ల రేవంత్‌రెడ్డి సర్కార్ పాలనలో ఎంతో రాష్ట్రం ఎంతో పురోగతి సాధించిందని, గ్రామాలు మరింత అభివృద్ధి సాదించాలంటే కాంగ్రేస్ పార్టీ అభ్యర్ధులను గెలిపించాలని కోరారు.

## 10వ వార్డు సభ్యులుగా కొండి కుమార్ ఎన్నిక

భూపాలపల్లి,డిసెంబర్11, ప్రభాతవార్త



గణపురం మండలం చెల్పూర్ గ్రామ పంచాయతికి గురువారం ఎన్నిక జరగగా 10వ వార్డు నుండి బిఆర్ఎస్ బలపరిచిన కొండి కుమారస్వామి 105 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 10వ వార్డులో 387 ఓట్లు పోలవగా అందులో కొండి కుమారస్వామికి 282 ఓట్లు పోలవగా సమీప ప్రత్యర్ధి సీపీఐ, ఏఐటియుసి, కాంగ్రేస్ కూటమి బలపరచిన అభ్యర్ధిపై 105 ఓట్ల మెజార్టీతో గెలుపొందటం జరిగింది. భూపాలపల్లి మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ఆద్వర్యంలో కొండి కుమారస్వామి గెలుపు కోసం మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, భూపాలపల్లి పట్టణ అద్యక్షులు కటకం జనార్ధన్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య, కేంద్ర కమిటీ నాయకులు రత్నం అవినాష్, దేవరకొండ మధు తదితరులు ప్రచారం నిర్వహించారు. 105 ఓట్ల మెజార్టీ గెలుపొందిన కొండి కుమారస్వామికి మద్దతుగా బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.

## పట్టణంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

భూపాలపల్లి, డిసెంబర్11, ప్రభాతవార్త





భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో పారిశుద్ధ్య పనులను గురువారం ముమ్మరంగా చేపట్టారు. నూతన పదవి బాద్యతలు చేపట్టిన కమీషనర్ ఉదయ్‌కుమార్ ప్రత్యేక చొరవతో గురువారం పట్టణంలోని పలు వార్డులలో పనులను వేగవంతం చేశారు. పలు వార్డులలో పేరుకుపోయిన చెత్త చెదారంను సిబ్బందితో పారిశుద్ధ్య పనులను చేయటం జరిగింది. పారిశుద్ధ్యం లేకుండా చూడాలని ఈ సందర్భంగా సిబ్బందిని కమీషనర్ ఆదేశించారు.

## ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా కొనసాగిన తొలి దశ పోలింగ్ ప్రక్రియ

–జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ





**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గణపురం మండలంలోని జెడ్పీ ప్రాథమికోన్నత పాఠశాల గాంధీనగర్‌లోని సిఎస్ఐ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ఉదయం 10 గంటలకు నమోదైన పోలింగ్ శాతం, కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా, పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతున్నదా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించి పోలింగ్ స్టేషన్ సందర్శన రిజిస్టరులో సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలోని మొదటి విడత జరుగుతున్న గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్లపల్లి మండలాల్లో గ్రామ పంచాయతి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రజలు ఉదయం నుండి మంచి ఓటు హక్కు వినియోగానికి వస్తున్నారని, ఇంకా ఓటు వేయని అర్హులందరూ మధ్యాహ్నం 1 గంటకు ముందుగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా, మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవు తుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరు భద్రంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి..

–జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్ రేగొండలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను, పోలింగ్ సిబ్బంది హాజరు, భద్రతా ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..ప్రతి ఓటరు భద్రంగా, నిష్పక్షపాత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీల్ కుమార్, తహసీల్దార్ శ్వేతా తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ జరుగుతున్న వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ పరిశీలన

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



జిల్లాలో జరుగుతున్న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ జరుగుతున్న విధానాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గణపురం మండలంలో 8, రేగొండలో 12, కొత్తపల్లి గోరి మండలంలో 10, మొగుళ్లపల్లి మండలంలో 8 పోలింగ్ కేంద్రాలను క్రిటికల్ మరియు సెన్సిటివ్ కేంద్రాలుగా గుర్తించి, వాటిని జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నేరుగా వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ నాలుగు మండలాల్లో మొత్తం 36 మంది సూక్ష్మ పరిశీలకులను (మైక్రో అబ్జర్వర్లు) నియమించి, పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ శ్రీలత, ఈడిఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటిసారి ఓటును వినియోగించుకున్న యువత

**తుంగతుర్తి, డిసెంబర్ 11, ప్రభాత వా**

స్థానిక సంస్థల ఎన్నికల్లో తొలిసారిగా మండల వ్యాప్తంగా యువత ఓటును వినియోగించుకున్నారు. ఓటు అనే ఆయుధంతో మంచి వ్యక్తిత్వం గల నాయకులను ఎంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని యువత అన్నారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామ భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని యువతీయువకులు సందేశమిచ్చారు. మొదటిసారి ఓటు హక్కు వచ్చిన యువతీ యువకులు తోపాటు 90 ఏళ్లకు పైబడిన వృద్ధులు సైతం ఓటింగ్ లో పాల్గొన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పక సద్వినియోగం చేసుకోవాలని కొత్త ఓటర్లు అన్నారు. ఓటు



అనే ఆయుధంతో మనకు నచ్చిన మంచి వ్యక్తిత్వం గల నాయకులను ఎంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. పోలింగ్ బూత్ లో తల్లిదండ్రుల తో కలిసి మొదటి సారిగా తన ఓటు హక్కును పలువురు యువతీ యువకులు వినియోగించుకున్నారు. తొలిసారి ఓటు వేసినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. యువత ఓటు వేయడానికి ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యం

**సూర్యాపేట టౌన్, డిసెంబర్11, ప్రభాతవార్త**

:అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యం అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో డాక్టర్ ఊర రామ్మూర్తి, గాయత్రి పెళ్లిరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియమలతో దీక్ష చేస్తారు అని అన్నారు. ఉదయాష్టమ సంధ్యలలో స్వామికి పూజలు చేస్తూ ఏకభుక్తం తింటూ 41 రోజుల పాటు దీక్షను కొనసాగిస్తారు అని తెలిపారు.స్వాములకు అన్నదానం పుణ్యకార్యం అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది అని మా పెళ్లి రోజు సందర్భంగా స్వాములకు అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉంది అని తెలిపారు. ఆధ్యాత్మిక హిందూ పురాణాల ప్రకారం,



దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారు అని ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు అని ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, జ్యోతి కరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పోలింగ్

**తిరుమలగిరి డిసెంబర్ 11 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎలక్షన్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి ఉదయము 7:00 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్నికలు నిర్వహించి రెండు గంటల నుండి కౌంటింగ్ ప్రారంభించగా రాత్రి 8:30 వరకు కౌంటింగ్ జరిగాయి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సజావుగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు స్థానిక సంస్థలు సర్పంచి ఎలక్షన్లు కావడంతో పార్లమెంటు లోక్సభ ఎన్నికల కంటే అధికంగా పోలింగ్ శాతం జరిగింది స్థానిక సంస్థలు ఎన్నికల కావడంతో సర్పంచ్ వార్డు మెంబర్ అభ్యర్థులు వెంట ఉండి వారి వారి ఓటు హక్కును వినియోగించుకోవడానికి వారి ఇంటి చుట్టు తిరిగి ఇతర ప్రాంతాలలో ఉన్నటువంటి వారిని తరలించి ఓటు హక్కును వినియోగించుకునే లాగా చేశారు అదే కాకుండా గ్రామంలో ఉన్న



వికలాంగులు వృద్ధులకు ప్రత్యేకంగా ఆటోలు ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రాల వద్దకు తీసుకువచ్చి ఓటు హక్కును వినియోగించుకునే లాగా ఏర్పాటు చేశారు ఏడు గంటల నుండి సాయంత్రం ఒకరినింటి వరకు ఈ కార్యక్రమం నిర్వహించుకున్నారు దానితో ఎక్కువగా ఓటింగ్ నమోదు జరిగింది ఎక్కడ కూడా 12 గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అలజడులు జరగకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగాయి.

## సర్పంచ్ విజేతలు వీరే

**తిరుమలగిరి డిసెంబర్ 11 ప్రభాత వార్త**

తిరుమలగిరి మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలలో గురువారం నాడు భారీగా పోలింగ్ నమోదయింది మండలంలో 16 గ్రామ పంచాయతీల గ్రామం ఇప్పటికే నాలుగుర్లు సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మిగిలిన 13 గ్రామ పంచాయతీలలో 12 గ్రామ సర్పంచులకు 95 వార్డు మెంబర్లకు పోలింగ్ జరిగింది మండలంలో 108 పోలింగ్ కేంద్రాలలో 15979 మంది ఓటర్లకు గాను 14546 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు మండలంలో మొత్తం 91.03!! పోలింగ్ నమోదు అయింది



**బారులు తీరిన ఓటర్లు.**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఉదయము ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కాగానే ఓటర్లు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి కేంద్రాలకి. సర్పంచ్ వార్డు సభ్యులుగా నిలబడిన అభ్యర్థులు గ్రామాలలోని ఓటర్లను ఆటోలు వివిధ వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను తరలించారు ముఖ్యంగా వృద్ధులు దివ్యాంగులను ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లి ఓట్లను వేయించారు. మండలంలో చింతలకుంట తండా గ్రామపంచాయతీలో అత్యధికంగా 94.88!! ఓటింగ్ నమోదు అయింది అత్యల్పంగా మొండి చింత తండ గ్రామపంచాయతీ పరిధిలో 74.6 ఏడు శాతం నమోదు అయింది.

**భారీ బందోబస్తు..**

మండలంలోని వివిధ గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు

బుధవారం అర్ధరాత్రి నుండే పోలింగ్ కేంద్రాలలో ప్రతిష్టమైన బంధువస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ నరసింహ పరిరక్షి ంచారు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ విధించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## తుంగతుర్తి అత్యధిక ఓట్ల మెజార్టీ

**1780, అతిశల్ప మెజారిటీ మోర సంధ్య బిక్షం 2 ఓట్లు**

**తుంగతుర్తి. డిసెంబర్ 11. ప్రభాత వార్త**

స్థానిక సంస్థ ల ఎన్నికలలో వెలువడిన ఫలితాలలో తుంగతుర్తి మండలంలో తుంగతుర్తి గ్రామపంచాయతీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి మల్లెపాక సాయిబాబా 17 80 ఓట్ల మెజార్టీ తో జిల్లాలోని అత్యధిక మెజార్టీ వచ్చినట్లు తెలుస్తుంది. అలాగే మండలంలోని కరివిరాల గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ అభ్యర్థి మోరసంధ్య రెండు ఓట్ల మెజార్టీతో గెలుపొందింది దీంతో మండలంలో అత్యల్ప ఓట్ల తో గెలుపొందినది.

## జాజిరెడ్డిగూడెం మండలంలో ప్రశాంతంగా పోలింగ్



**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 11 (ప్రభాతవార్త)**

జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని మొత్తం 17 గ్రామపంచాయతీల్లో గురువారం జరిగిన సర్పంచ్ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పూర్తి స్థాయి శాంతియుత వాతావరణంలో చోటు చేసుకున్నాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగి, ప్రతీ పోలింగ్ కేంద్రాన్ని అధికారులు క్షుణ్ణంగా పర్యవేక్షి ంచారు. దాంతో ఎక్కడా ఇబ్బందులు ఎదురుకాలేదు.పోలింగ్ పూర్తయిన వెంటనే మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభమై, రాత్రి 8:30 గంటలకల్లా అన్ని బూతుల్లో లెక్కింపు పూర్తి అయ్యింది. మొత్తం ప్రక్రియలో ఎక్కడా చిన్నపాటి ఉద్రిక్తత కూడా చోటుచేసుకోకపోవడం ఎన్నికల సిబ్బందికి, అధికారులకు ఉపశమనాన్ని కలిగించింది.ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలు కావడంతో పార్లమెంట్, అసెంబ్లీ పోలింగ్ కంటే ఎక్కువ శాతం ఓటింగ్ నమోదైంది. అభ్యర్థులు తమ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకురావడంలో చురుకుగా వ్యవహరించారు. వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేకంగా ఆటోలు మరియు వాహనాలు ఏర్పాటు చేసి వారికి ఓటు వేయడానికి సహాయపడ్డారు.ఉదయం నుంచీ మధ్యాహ్నం వరకు ఓటర్లు నిరంతరంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. దాంతో చాలా గ్రామాల్లో గణనీయంగా ఓటింగ్ నమోదు అయ్యింది. మొత్తం మీద జాజిరెడ్డిగూడెం మండలంలోని 17 గ్రామపంచాయతీలలో ఎన్నికలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా ముగిశాయి.

## రెండో సారి విజయం సాదించిన ఇర్వా

ఉభారీ మెజార్టీ నమోదుచర్ల,డిసెంబర్ 11,( ప్రభాతవార్త ) చర్ల మండలం సి,కత్తిగూడెం పంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయి సర్పంచ్ బరిలో నిలిచారు.మార్కెట్ కమిటి చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు ( వర్గం)ఇర్పా వసంత్ వర్గాల మద్య హోరాహోరీగా గెలుపు కోసం ప్రయత్నాలు చేయగా అనుస్యంగా ఇర్పా వసంత్ వర్గం వార్ ఒన్ సైడ్ అయ్యింది.ఎనిమిది వార్డు సభ్యులతోపాటు సర్పంచ్ అభ్యర్థి ఘనవిజయాన్ని సాధించారు.గత పంచాయతీ ఎన్నికల్లో విజయం సాదించిన ఇర్పా ఉమ రెండవసారి కూడా విజయం సాదించి పంచాయతీ లో పాగా వేసింది.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ ఉమా ప్రభాతవార్త తో మాట్లాడుతూ నా విజయానికి కృషిచేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## నాల్గవసారి సర్పంచ్ గా ఎన్నికైన సరియం రాజమ్మ

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త**

దుమ్ముగూడెం మండలంలో ఆసక్తికరంగా ఫలితం కోసం ప్రజలు ఎదురుచూసిన లక్ష్మీ మ్ర నగరం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల పోటీల్లో సిపిఎం బలపరిచినసరియం రాజమ్మ నాలుగవసారి సర్పంచ్ గా విజయం సాధించింది సిపిఎం పార్టీ కార్యకర్తగా ఐద్వా నాయకురాలుగా పార్టీలో పనిచేసిన రాజమ్మ 2006 సంవత్సరంలో లక్ష్మీ మ్నగరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసి మొదటిసారి ఎన్నికయింది మూడుసార్లు సర్పంచ్గా గెలిచిన రాజమ్మను దీంతో సిపిఎం పార్టీ మద్దతు దారుల్లో ఆనందం వెల్లువిరిసాయి అందరితో చనువుగా ఉంటూ అందరి సర్పంచిగా పేరుగాంచిన రాజమ్మ నాలుగోసారి విజయం సాధించడం రికార్డుగా ఉంది గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను గెలిపించినందుకు గ్రామ పంచాయతీ ఓటర్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు అలాగే మండల హెడ్ క్వార్టర్ అయిన లక్ష్మీ మ్నగరం గ్రామపంచాయతీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె అన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

## అధిక సర్పంచ్‌లు కాంగ్రెస్‌కే

### 2వ స్థానంలో బిఆర్ఎస్,3వ స్థానంలో బిజేపి

నెల్లికుదురు,డిసెంబర్ 11, ప్రభాతవార్త





తొలివిడుత స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో ఎక్కువ మొత్తం కాంగ్రేస్ సర్పంచ్‌లు ఎన్నికకాగ,బిఆరన్ఎస్‌తోపాటు బిజేపికి కొన్ని గ్రామసర్పంచ్‌లను గెలుపొందాయి,మొత్తంగా మండలంలో కాంగ్రేస్ పార్టీ హావా కొనసాగింది.గ్రామ పంచాయతీల వారిగా ప్రటించిన సర్పచ్‌ల ఫలితాల్లోకి వెళితే......కాంగ్రేస్ పార్టీ గెలు పొందిన సర్పంచ్‌లు 1) నెల్లికుదురు పులి వెంకన్న కాంగ్రేస్ 2)వావిలాల గోగుల మమత కాంగ్రేస్ 3) బంజర మాలోతు బాలక్రిష్ణ కాంగ్రేస్ 4)నల్లగుట్ట తండ గుగులోతు హేమలత కాంగ్రేస్ 5) హనుమాన్‌నగర్ తండ గుగులోతు అశోక్ కాంగ్రేస్ 6)జామ్లు తండ గుగులోతు సోమన్న కాంగ్రేస్ 7) దుర్గా భవాణితండ భూక్య వీరన్న కాంగ్రేస్ 8) హేమ్లా తండ గుగులోతు అరుణ కాంగ్రేస్ 9)బడితండ భిలావత్ ధనమ్మ ఇండిపెండెంట్ 10) సౌళ్ళతండ గుగులోతు సుజాత కాంగ్రేస్ 11) పార్వతమ్మ గూడెం ఎదెళ్ళ పూలమ్మ (సర్పంచ్ ఏకగ్రీవం) 12) సీతరాం పురం ధరావత్ బాస్కర్ కాంగ్రేస్ 13) వస్త్రాం తండ గుగులోతు కరుణ కాంగ్రేస్ 14) రాజ్యతండ ధరావత్ విజయ కాంగ్రేస్ 15) బోటిమీదితండ జాటోతు రాంసింగ్ ఇంటిపెండెంట్ 16) రాజులకొత్తపల్లి కొండ జనార్ధన్‌రెడ్డి బిఆర్ఎస్ 17) బ్రాహ్మణకొత్తపల్లి చిర్ర యాకాంతం గౌడ్ బిఆర్ఎస్ 18) నర్సింహులగూడెం గొడుగు జ్యోతి బిఆర్ఎస్ 19) రామన్నగూడెం బండి శ్రీను బిఆర్ఎస్ 20) రత్తిరాంతండ గుగులోతు సుజాత బిజేపి 21) మేచరాజుపల్లి పెద్దతండ బానోతు సుధారాణి బిజేపి 22) నైనాల యాసం రమేస్ బిఆర్ఎస్ 23)కాశ్యతండ బోడ నర్సింహా బిఆర్ఎస్ 24) ఎర్రబెల్లిగూడెం గుండెబోయిన ఉషారాణి కాంగ్రేస్ రెబల్ 25) శ్రీరామగిరి మాదిరి ప్రశాంత్ కాంగ్రేస్ 26) ఆలేరు నాయిని పద్మ కాంగ్రేస్ 27) మేచరాజుపల్లి తూర్పాటి శంకర్ బిఆర్ఎస్ 28) రావిరాల కత్తుల కళ్యాణి కాంగ్రేస్ 29) మదనతుర్తి వడ్లకొండ రాధ బిఆర్ఎస్ 30) కాచికల్ ఇట్టె లీల కాంగ్రేస్ 31) మునిగలవీడు బొల్లికొండ చైతన్య కాంగ్రేస్ గెలిపొందినట్లు సమాచారం.









## కాంగ్రెస్ అభ్యర్ధులను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధి

### -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

సంగెం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరుపల్లి, కాపుల కనపర్తి, ఆశలపల్లి, గవిచర్ల, రామచంద్రాపురం, లోహిత, షాపూర్, తీగరాజుపల్లి, సోమ్లాతండా, కొత్తగూడెం, తిమ్మాపురం, నరసానగర్, ఏలుగూరు స్టేషన్, బికోజినాయక్ తండ, ఎలుగురు రంగంపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే సర్పంచులు, వార్డు నెంబర్లుగా గెలిపించి తమ గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుచుకొని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకోవాలని ఆయన అన్నారు. త్వరలోనే రాష్ట్రంలో నూతన పింఛన్లను మార్చి 31 తర్వాత అర్హులైన లబ్ధిదారులకు కొత్త పింఛన్లను అందిస్తామని, గత ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు 2500 పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని మహిళలు ఎలాంటి అపోహలకు గురికావద్దని ఆయన అన్నారు. రైతులకు మూడు కోట్ల 67 లక్షల రుణమాఫీ చేశామని, అదేవిధంగా రైతులకు 18 లక్షల 50వేల సన్న వడ్ల బోనస్ త్వరలోనే తమ అకౌంట్లోకి జమ చేస్తుందని ఆయన అన్నారు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలతోపాటు ఇతర హామీలను కూడా దశలవారీగా పూర్తిగా అమలు చేసి తీరుతుందని, గత కెసిఆర్ కుటుంబ పాలనలో చేసిన అప్పులకు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు 6, 500 కోట్లు చెల్లిస్తుందని ఆయన తెలిపారు. నాడు కేసీఆర్ సంక్షేమాల పేరుతో రాష్ట్రాన్ని దోచుకొని వేలకోట్లకు అధిపతి అయ్యాడని ఇంతవరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి సంపాదించని సంపాదన దోచుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడని నాటి కెసిఆర్ పాలనపై రేవూరి గాటుగా విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు రెండవ విడత త్వరలోనే మంజూరు చేస్తామని, ప్రతి ఒక్క అర్హులైన పేదవారికి పార్టీలకు అతీతంగా రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఇండ్లు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రతిపక్షాలు చేస్తున్న ప్రేలారోపణలు ఎవరు నమ్మవద్దని వారి మాటలను నమ్మి మోసపోయి ఓటును దుర్వినియోగం చేసుకోవద్దని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి అత్యంత అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి కొమరారెడ్డి, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, మండల నాయకులు గుమ్మడి హరిబాబు కాపుల కనపర్తి సొసైటీ చైర్మన్ దొమ్మటి సంపత్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు కరుజుగుత్త గోపాల్, ధనికల కవిత శ్రీనివాస్, వేల్పుల సంపత్, పులి రమేష్ ,భాషపాక సదయ్య, కొంగర మల్లమ్మ, సదరం చంద్రమోళి, బానోతు మోహన్ నాయక్, ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నాయకులు అంజన్ రావు, ఎండి పాషా, ఇటుకల సుమన్, కందికొండ వెంకన్న, ఇటుకల రాములు రంగరాజు, మహేష్ చంద్ర, మైనాల రవీందర్, సొసైటీ డైరెక్టర్ సోల గుడి భాస్కర్, సోషల్ మీడియా ఇన్చార్జి కందికొండ సన్నీ, ఇటుకాల వీరయ్య, కరుజు గుత్త గోపాల్, గజ్జల ఏలియా, యూత్ నాయకులు సోలగుడి ప్రమోద్, ఇటుకాల రంజిత్, ఇటుకాల పవన్, కార్తీక్, భరత్, స్థానిక నాయకులు రంగరాజు బిక్షపతి, ఇటుకాల రాములు, మైనాల చిరంజీవి, వార్డు మెంబర్ల అభ్యర్థులు, తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# తొర్రూరు వార్త

## టాస్‌లో గెలుపొందిన ఎల్లారెడ్డిగూడెం సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి

రఘునాథపల్లి, డిసెంబరు 11 ప్రభాతవార్త :



తొలిదశ స్థానిక సంస్థల ఎన్నికల్లో రఘునాథపల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో గురువారం పోలింగ్ నిర్వహించగా గ్రామంలో మొత్తం 473ఓట్లు ఉండగా 427 ఓట్లు పోలయ్యాయి. అందులో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంపల నరసయ్యకు 210రాగా, స్వతంత్ర అభ్యర్థి గడ్డం జోజికి 210ఓట్లు పోల్ అయ్యాయి. అందులో 7ఓట్లు చెల్లకుండా పోయాయి. దీంతో ఇద్దరికీ సమానంగా ఓట్లు పోల్ కావడంతో అభ్యర్థులు రీకౌంటింగ్ చేయాలనీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కోరగా ఎన్నికల అధికారులు మళ్లీ కౌంటింగ్ చేయగా మళ్లీ ఇద్దరికీ సమానంగా ఓట్లు పోలైనట్లు అధికారులు లెక్క తెల్చారు. దీంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్నికల నిబంధన మేరకు టాస్ వేయగా స్వతంత్ర అభ్యర్థి గడ్డం జోజి గెలుపొందినట్టు ఎన్నికల అధికారుల ప్రకటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందబస్తు ఏర్పాటు చేశారు.

## అంతరాయాలు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగాలి..

### -సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి

### -పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఘనపురం, రేగొండ, మొగుళ్లపల్లి మండలాల్లో ఏర్పాటు చేసిన వివిధ పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ




సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాల్లో సాగుతున్న పోలింగ్ సరళిని సమీక్షి ంచి, పోలింగ్ స్థావరాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే, పోలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎటువంటి వివాదాలు, అంతరాయాలు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ పీజీ తరగతులు వాయిదా

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 11 ప్రభాతవార్త :

ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ స్టడీ సెంటర్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈనెల 14న జరిగే పీజీ మొదటి సంవత్సరం తరగతులను గ్రామ పంచాయితీ ఎన్నికల కారణంగా వాయిదా వేయడం జరిగిందని కోఆర్డినేటర్ సుంకరి జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రశాంతంగా పంచాయతి ఎన్నికల పోలింగ్

## మండలంలో 86 శాతం ఓటింగ్
## పోలింగ్ కేంద్రాలు సందర్శించిన ఎస్పీ
## కౌంటింగ్ కేంద్రాల్లో మీడియాకు నో ఎంట్రీ

*గూడూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త*

జిల్లాలో తొలి విడతలో పంచాయతి ఎన్నికలు జరుగుతున్న గూడూరు మండలంలో గురువారం పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. మండలంలోని 41 గ్రామపంచాయతీల్లో 350 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా పోలింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రమే అక్కడికి చేరుకొని గురువారం ఉదయం నిర్ధేషిత సమయానికి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించారు. ఆయా గ్రామపంచాయతీల పంచాయతి కార్యదర్శుల ఆధ్వర్యంలో పోలింగ్ ప్రక్రియకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన దివ్యాంగులు, వృద్దులు, నడవలేని వారిని వీల్‌చైర్ల సాయంతో సిబ్బందిపోలింగ్ కేంద్రాల వద్దకు తరలించారు. మండలంలో 350 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 48098 మంది ఓటర్లకు గాను 41397 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీని ప్రకారం మండలంలో 86 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికార వర్గాలు తెలిపాయి. అత్యధికంగా దుబ్బగూడెం గ్రామంలో 92.78 శాతం పోలింగ్ జరగగా అత్యల్పంగా రాజనపల్లి గ్రామంలో 65 శాతం ఓటింగ్



నమోదైంది. అయితే ఇక్కడ సర్పంచ్ స్థానంతో పాటు నాలుగు వార్డు స్థానాలు కూడా ఏకగ్రీవం కావడంతో నాలుగు వార్డులకు మాత్రమే పోలింగ్ జరిగింది. మండలంలో మహిళల, పురుషుల ఓటింగ్ శాతం (86) సమానంగా ఉండడం గమనార్హం! ఇదిలా ఉండగా గూడూరు మేజర్ పంచాయతిలో 78.91 శాతం పోలింగ్ నమోదైంది. ఇక్కడ 5065 మంది ఓటర్లకు గాను 3997 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు విస్తృత ప్రచారం నేపథ్యంలో పోలింగ్ ప్రారంభమైన సమయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు బారులు తీరారు.




మొత్తం 14 బూత్‌లకు గాను బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో 7 పోలింగ్ కేంద్రాల చొప్పున ఏర్పాటు చేసారు. ఇదిలా ఉండగా పోలింగ్ ప్రక్రియ తర్వాత చేపట్టిన కౌంటింగ్ కేంద్రాల వద్దకు పోలీసులు మీడియాను అనుమతించలేదు. దీంతో ఓట్ల లెక్కింపు వివరాల సమాచార సేకరణకు విలేకరులు ఇబ్బంది పడాల్సి వచ్చింది.




## ఓటు హక్కు వినియోగించుకున్న హుసేన్‌నాయక్

*గూడూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త*

జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ పంచాయతి ఎన్నికల్లో తన స్వగ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.



మండలంలో పంచాయతి ఎన్నికల తొలివిడత పోలింగ్ గురువారం జరిగింది. మండలంలోని మచ్చర్ల గ్రామపంచాయతి శివారు తావుర్యతండాకు చెందిన హుసేన్‌నాయక్ సతీసమేతంగా నిరాడంబరంగా తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. మచ్చర్లలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి తరలివెళ్లిన హుసేన్‌నాయక్ సాధారణ ఓటర్లతో పాటు క్యూలైన్‌లో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎస్టీ కమీషన్ సభ్యుడుగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పర్యటిస్తూ బిజీబిజీగా ఉండే హుసేన్‌నాయక్ పంచాయతి ఎన్నికల సందర్భంగా గత మూడు రోజులుగా తావుర్యతండాలోనే తన నివాసంలో ఉంటున్నారు.

## పోలింగ్ కేంద్రాలు సందర్శించిన ఎస్పీ

*గూడూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త*

గూడూరులోని రెండు పాఠశాలల ప్రాంగణాల్లో నిర్వహిస్తున్న పంచాయతి ఎన్నికల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ గురువారం



సందర్శించారు. తొలి విడతలో పంచాయతి ఎన్నికలు జరుగుతున్న గూడూరు మండలంలో గురువారం పర్యటించిన ఆయన పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు కృషి చేయాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పలువురు సిఐలు, ఎస్ఐలు, సిబ్బందితో ఆయన మాట్లాడి పలు సూచనలు చేసారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కొరకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు.

# పంచాయతి పోరులో కాంగ్రెస్ హవా

## ద్వితీయ స్థానంలో బిఆర్ఎస్

*గూడూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త*

మండలంలో పంచాయతి పోరులో కాంగ్రెస్ అభ్యర్థులు విజయఢంకా మోగించి పైచేయిగా నిలిచారు. మండలంలో మొత్తం 41 గ్రామపంచాయతీలు ఉండగా రాజనపల్లి సర్పంచ్ స్థానం ఏకగ్రీవం కాగా మిగిలిన 40 పంచాయతీలకు గురువారం పోలింగ్ నిర్వహించారు. కౌంటింగ్ ప్రక్రియ అనంతరం 22 స్థానాలు కాంగ్రెస్, 11 స్థానాలు బిఆర్ఎస్, రెండు స్థానాలు బిజెపి, 4 స్థానాలు ఇండిపెండెంట్లు సర్పంచ్‌లుగా గెలుపొందారు. కాగా మట్టెవాడ గ్రామపంచాయతి సర్పంచ్ కౌంటింగ్‌కు సంబంధించి రాత్రి 9.20 వరకు కూడా ఫలితం వెలువడలేదని తెలిసింది. మండలంలోని గూడూరు, బొల్లెపెల్లి, మర్రివమిట్ట, సీతానాగారం, హనుమాన్‌తండా, అయోధ్యాపురం, చిన్నఎల్లాపురం, దామరవంచ, గాజులగట్టు, చక్రుతండా, చిర్రకుంటతండా, పడమటితండా, అప్పరాజుపల్లి, బొద్దుగొండ, తీగలవేణి, గన్యచక్రుతండా, కొల్లాపురం, మదనాపురం, పొనగోడు, దుబ్బగూడెం, జగన్నాయకులగూడెం పంచాయతీలలో కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులు గెలుపొందగా ఏపూరు,



హరిచందుతండా, ఊట్ల, ఎర్రకుంటతండా, తాళ్లపాటితండా, రాములుతండా, జంగుతండా, కోబల్‌తండా, గుండెంగ, లక్ష్మీపురం, తేజావత్‌రాంసింగ్‌తండాల్లో బిఆర్ఎస్, బ్రాహ్మణపల్లి, నాయకపల్లి గ్రామాల్ల బిజెపి, లైన్‌తండా, భూపతిపేట, వెంగంపేట, గోవిందాపురం గ్రామాలల్లో స్వతంత్ర అభ్యర్థులు సర్పంచ్‌లుగా గెలుపొందినట్లు తెలిసింది. కాగా వీటిని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఇదిలా ఉండగా కొన్ని గ్రామపంచాయతీల్లో ఉపసర్పంచ్ పదవులకు ఎన్నిక జరగగా కొన్ని పంచాయతీల్లో మరుసటిరోజుకు వాయిదా పడినట్లు తెలిసింది. కొన్ని పంచాయతీల్లో సర్పంచ్‌లుగా అతి స్వల్ప మెజారిటీతో గెలుపొందారు. దామరవంచలో ఒకేఒక్క ఓటు తేడాతో అభ్యర్థి గెలుపొందడం గమనార్హం.

## రఘునాథ్ పల్లి మండల గ్రామాల వారిగా పర్పంచ్ లు

*రఘునాథపల్లి. డిసెంబర్ 11*

గ్రామపంచాయిత్రి ఎన్నికల్లో భాగంగా రఘునాథపల్లి మండలంలో 30గ్రామాలకు 5ఏకగ్రీవం కాగా గురువారం 31 గ్రామాలకు సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికలు జరిగాయి. ఇందులో గెలుపొందిన వారిలో కోడూరు గొడిశాల లలిత సోమయ్య(బిఆర్ఎస్). గబ్బేట సర్పంచ్ కూటికంటి ఉపేంద్ర కాంగ్రెస్స కన్నయపల్లి సర్పంచ్ లోనే అంజమ్మ (కాంగ్రెస్), శివాజీనగర్ గ్రామసర్పంచ్ గా శివరాత్రి సంధ్య(కాంగ్రెస్), మల్లంపల్లి తాళ్లపల్లి పుష్పకాంగ్రెస్). శ్రీమన్నారాయణపురం సర్పంచ్గా తూడి వెంకటేష్ (బిఆర్ఎస్) నిడిగొండ బొమ్మ వీరస్వామి(కాంగ్రెస్), ఫతేషాపూర్ సర్పంచ్ అక్కినపల్లి సుజాత కాంగ్రెస్), లక్ష్మీ ్రతండా సర్పంచ్ పయ్యావుల రవి(బిఆర్ఎస్). ఇబ్రహీంపూర్ సర్పంగ్ గా పోకల శ్రీనివాస్ (కాంగ్రేస్), మాదారం సర్పంచ్గా అరూర్ సరిత బీఆర్ఎస్), దాసన్నగూడెం సర్పంచ్గా లోక్కుంట్ల క్రాంతికుమార్ (కాంగ్రెస్). ఖిలాషాపూర్ సర్పంచ్గా శాగ కవిత(బిఆర్ఎస్), మండలగూడెం సర్పంచ్ గా డ్యాగల రాజశేఖర్(కాంగ్రెస్). ఆర్ఆర్ బంగ్లా సర్పంచ్గా ఎడమ కోమలత కనకరాజు (బిఆర్ఎస్), మేకలగట్టు సర్పంచ్గా ఇల్లందుల దేవి (బీఆర్ఎస్), గెద్దబండ తండా సర్పంచ్గా కాంతమ్మ (స్వతంత్ర), ఆంధ్రతండా భూక్య శ్రీను (బిఆర్ఎస్). కుర్చపల్లి బైకాని రాజు(స్వతంత్ర), గోవర్ధనగిరి తొటకూర సదానందం ( బిఆర్ఎస్), కోమల్ల సర్పంచ్గా వల్లాల ఆశోక్(కాంగ్రేస్), ఎల్లా రెడ్డిగూడెం సర్పంచ్ గడ్డం జోజి (స్వతంత్ర), పొట్టిగుబ్బడితండా సర్పంచ్ గుగులోతు పద్మా? కాంగ్రెస్), మంగళిబండ తండా సర్పంచ్గా రాంచందర్(కాంగ్రెస్), జాఫర్గూడెం సర్పంచ్గా శాగ సురేష్ (కాంగ్రెస్),



ఆశ్వరావుపల్లి సర్పంచ్ గా పొనగంటి చైతన్య (స్వతంత్ర), కూసుంబాయితండా కొర్ర స్వరూప రాజేందర్నాయక్ (బీఆర్ఎస్), యాఫలగడ్డ తండా సర్పంచిగా మోతిలాల్ (స్వతంత్ర), , బాణజీపేట గైని



శ్రీనివాస్ బారాస కంచన్పల్లి రఘునాథపల్లి ఫలితాలు రావాల్సి ఉంది. ఏకగ్రీవ సర్పంచ్లు...రామన్నగూడెం వాకిటి అలివేలు. వెల్ది సింగిరెడ్డి సునీత, పడమటి గూడెం ఉడుముల బాల శౌరెడ్డి, అయ్యవారిగూడెం పారునంది సునీత. సోమయ్యకుంట తండా కేతావత్ ఈర్యానాయక్లు గెలుపొందారు.

# ప్రశాంతంగా ముగిసిన మొదటి విడుత పోలింగ్

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**
మహబూబాబాద్ జిల్లాలోని ఐదు మండలాలు గూడూరు, మహబూబాబాద్, కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు మండలాల్లో మొదటి విడుత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని మ ల్యాల గ్రామంలో పది వార్డులకు గాను పది వార్డులు బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకొని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా ఆవుల వెంకన్న గెలుపొందారు. మండలంలోని బ్రహ్మ ణపల్లిలో బిఆర్ఎస్ అభ్యర్థి కోట ఎల్లేష్, వి.ఎస్ లక్ష్మిపురంలో కాంగ్రెస్ అభ్యర్థి మీసాల నిర్మల వెంకన్న, వేంనూరు కృష్ణాపురంలో బిఆర్ఎస్ అభ్యర్థి సుశీలనాను, ఇందిరానగర్ గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ షరీఫ్, పర్వతగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి చల్ల అనితవెంకటేశ్వర్లు, జంగిలిగొండలో కాంగ్రెస్ అభ్యర్థి





గుండెల రేణుక, మాదవపురంలో కాంగ్రెస్ అభ్యర్థి వెంపటి రమేష్, మొట్లతండా గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థి మూడు నీలమ్మబిచ్చునాయక్ విజయం సాధించారు. అదేవిధంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే సొంత గ్రామం సోమ్లతండాలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి బాలాజీనాయక్ గెలువడం చర్చనీయాంశంగా మారింది. మరికొన్ని సర్పంచ్ అభ్యర్థుల ఫలితాలు తెలియాల్సి ఉంది. అధికారుల పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు నడుమ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయి.

## ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలసిన కేటీఆర్ కాలనీవాసులు

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్11,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యను గురువారం స్థానిక కేటీఆర్ కాలనీ వ్యవస్థాపకులు కొండ్ర ఎల్లయ్య కాలనీవాసులతో కలసి మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీలో గత పది సంవత్సరాలుగా నివాసం ఉంటున్న కాలనీవాసులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. కాలనీకి ప్రభుత్వ భూమి నుండి రహదారి ఇప్పించాలని వారు కోరారు. అదేవిధంగా కాలనీవాసులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని కమిషన్ చైర్మన్ హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, శ్రీనివాస్, సుధారాణి, జయలక్ష్మి, పద్మ, రమ తదితరులు ఉన్నారు.

## వాడేపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ సభ్యునిగారాంచందర్‌రావు

**మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్11,ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వాడేపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ సభ్యునిగా కొండపల్లి రాం చందర్‌రావు నియామకం పట్ల టీటీడీపీ పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి ప్రేమ్‌చంద్ వ్యాస్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక శుభా కాంక్షలు తెలిపారు. ఇలాంటి పదవులు మరెన్నో అది రోహించాలని వారు ఆకాంక్షించారు.

## ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు

**మంథని ప్రభాతవార్త;**
మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు మంథని డివిజన్ వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిశాయి. మంథని, ముత్తారం, రామగిరి, కమాన్పూర్ మండలాలలోని పలు గ్రామాలలో గురువారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం అయ్యి మధ్యాహ్నాం ఒంటిగంట కొరకు కొనసాగింది.ఒంటి గంట వరకు క్యూ లైన్ లో ఉన్న వారికీ ఓటు వేసే అవకాశం కల్పించారు అధికారులు. ఉదయం నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చారు. వృద్ధులు, వికలాంగులు సైతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసే వరకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు భారీగా తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో పోలింగ్ కేంద్రాల వద్ద సందడి నెలకొంది.మంథని మండలంలో 33,861 ఓట్లకు గాను 28,575 మంది వినియోగించుకోగా 84.39 శాతం పోలింగ్ నమోదు అయ్యింది, కమాన్పూర్ మండలంలో 20,145 ఓట్లకు గాను16,839 ఓటర్లు వినియోగించుకోగా 83.59 శాతంగా, రామగిరి మండలంలో 31,832 ఓట్లకు గాను24,814 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## దిశ రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**బయ్యారం,డిసెంబర్11,ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రంలోని మండల దిశ రిపోర్టర్, సీనియర్ జర్నలిస్ట్, వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు నాయిని ఇంద్రారెడ్డి తండ్రి నాయిని పుల్లారెడ్డి ఈ నెల 5న అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డిలు బుధవారం రాత్రి వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అధైర్యపడొద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, వెంకటపతి, నాయకులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, వార్త రిపోర్టర్ సుమన్‌రెడ్డి, కపిల్, ప్రకాష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## బయ్యారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో దొంగల కలకలం



**బయ్యారం,డిసెంబర్11,ప్రభాతవార్త:**
బయ్యారం మండలకేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న మైదాన ప్రాంతంలో సొసైటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ధాన్యం ఆరబోయగా బుధవారం రాత్రి దొంగలు ధాన్యాన్ని దొంగలించినట్లు ఆరోపిస్తున్నారు. మండలకేంద్రానికి చెందిన చింతకుంట్ల వెంకటరెడ్డి తన ధాన్యాన్ని సొసైటి కొనుగోలు కేంద్రం వద్ద ఆరబోసి పట్టా కప్పగా గురువారం ఉదయం వచ్చి చూడగానే సుమారు మూడు,నాలుగు బస్తాల ధాన్యం దొంగతనానికి గురైనట్లు తెలిపారు. దీనిపై ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం దొంగలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నట్లు రైతులు వాపోతున్నారు.

## గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటేద్దాం

### -14వ వార్డు అభ్యర్థి శాంతను గెలిపిద్దాం

**బయ్యారం,డిసెంబర్11,ప్రభాతవార్త:**



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన 14వ వార్డు అబ్యర్థినిగా పోటీ చేస్తున్న పెద్దినేని శాంత(బేబి) గ్రామ పంచాయతీ 14వ వార్డులో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మా ట్లాడుతూ మండల కేంద్రంతో పాటు కట్టుగూడెం గ్రామంలో 14వ వార్డు విస్తరించి ఉన్నందున గ్రామాల్లో అభివృద్ధికి ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు. వార్డుస్థాయిలో నిజమైన మార్పును తీసుకరావడమే తన లక్ష్యమని పెర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో పనులు పారదర్శకంగా పూర్తి చేస్తానని హామి ఇచ్చారు. ఈ నేపథ్యంలో గ్రామస్థులు తమ ఓటు హక్కు వినియోగించుకొని తమకు కేటాయించిన గ్యాస్‌పొయ్యి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 14వ వార్డు అభ్యర్థి పెద్దినేని శాంత(బేబి) ఓటర్లను కోరారు.

## స్టూలు గుర్తుకు ఓటేయ్యండి

### -6వ వార్డు మెంబర్‌గా గెలిపించాలి:తిరుమల స్వర్ణలత

**బయ్యారం,డిసెంబర్11,ప్రభాతవార్త:**



సిపిఐ, సిపిఎం పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ బయ్యారం గ్రామ పంచాయతీ 6వ వార్డు సభ్యురాలిగా పోటీచేస్తున్న తిరుమల స్వర్ణలత గురువారం నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రచారం నిర్వహించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని తమకు కేటాయించిన స్టూలు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రబుత్వం అందించే నిధులతో పాటు తమవంతు ఆర్థిక సేవలు అందించి 6వ వార్డు అభివృద్ధిలో ముందంజలో ఉండే విధంగా కృషిచేస్తానని ప్రజల మద్ధతుతో వార్డును, గ్రామాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు కృషిచేస్తానని తిరుమల స్వర్ణలత ఓటర్లకు తెలిపారు.

## సేవ చేయాలనే తపన ఉంది.. బలాన్ని ఇవ్వండి

### -మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

**చిన్నగూడూరు,డిసెంబర్11,ప్రభాతవార్త:**
స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఉగ్గంపల్లి,



గుండంరాజుపల్లి, పగిడిపల్లి, చిన్నగూడూరు, జయ్యారం, మన్నెగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పాల్గొని మాట్లాడారు. సేవా చేయాలనే తపన ఉంది బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి నాకు మీరు బలాన్ని ఇవ్వండి మీకు సేవ చేస్తానని తెలిపారు. మండలాన్ని తెచ్చింది నేనే అభివృద్ధి చేసేది కూడా నేనే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మహిళలను మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండలపార్టీ అధ్యక్షుడు రాంసింగ్, ధారాసింగ్, చెన్నయ్య, శ్రీరాములు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.